TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి

అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 15 సంవత్సరాలుగా ప్రజాదరణ పొందుతున్న ప్రచురితమవుతున్న ప్రముఖ దినపత్రిక తెలంగాణవాణి ప్రజల, పాఠకుల మన్ననలు పొందింది.

1, ఉమ్మడి జిల్లా బ్యూరో ఇంఛార్జీలు
2, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
3, నియోజకవర్గ ఇంఛార్జీలు
4, మండల రిపోర్టర్లు

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును


సంప్రదించాల్సిన నంబర్లు

9441558369, 9182328292, 9912758107

సంపుటి: 15 సంచిక:158 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ ,హైదరాబాద్ సోమవారం 28-07-2025 పేజీలు :8 వెల,రూ : 2.00

# సమర సన్నాహాలు





హైదరాబాద్:తెలంగాణవాణి:

రాష్ట్రంలో ఓ వైపు స్థానిక సంస్థల రిజర్వేషన్ల అంశం తేలక ఉత్కంఠ కొనసాగుతుండగా మరో వైపు ఎన్నికల నిర్వహణకు ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల సంఘం ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నాయి. ఎన్నికల నిర్వహణకు అతి ముఖ్యమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేసి బ్యాలెట్ పేపర్ల రంగులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నియామకం, సిబ్బంది నియామకానికి అవసరమైన మార్గదర్శకాలను జారీ చేసి ఏర్పాట్లు ముమ్మరం చేసింది. బిసిల రిజర్వేషన్‌లు 42 శాతం అంశంపై స్పష్టత లేకపోవడం వల్ల ప్రభుత్వం ఇంకా ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదు.అయినప్పటికీ ఎన్నికల నిర్వహణ తథ్యమనే సంకేతాలు ఇవ్వడంతో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. రా ష్ట్రంలో మొత్తం 566 జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అలాగే గ్రామ పంచాయతీల సంఖ్య 12,778 ఉండగా, వార్డుల సంఖ్య 1,12,934గా ఉంది. స్థానిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునే ఓటర్ల జాబితాను గత ఏడాది సెప్టెంబర్‌లోనే ఎన్నికల సంఘం తయారు చేసింది. ఆ జాబితా ప్రకారం 1,67,33,584 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించింది.అయితే కొన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు మున్సిపాలిటీల్లో విలీనం కావడం వల్ల ఓటర్ల సంఖ్యలో స్వల్ప మార్పు ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ జారీ నాటికి ఓటర్ల సంఖ్యపై స్పష్టత వస్తుంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని వార్డుల వారీగా ఓటర్ల జాబితాను తిరిగి తయారు చేస్తున్నారు. దీంతో ఓటర్ల జాబితాలో కొంత మార్పు ఉంటుందని అధికార వర్గాల సమాచారం. రాష్ట్రంలో గత లోక్‌సభ ఎన్నికల సమయంలో తయారు చేసిన ఓటర్ల జాబితా ఆధారంగా వార్డులు, గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను విభజించింది. అలాగే ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను అమలు చేయాలని కూడా నిర్ణయించింది. ఈ మేరకు బ్యాలెట్ పేపర్లలో నోటాను ముద్రించాలని ఎన్నికల సంఘం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. పింక్, తెలుపు రంగు బ్యాలెట్ పేపర్లను ఉపయోగించేందుకు ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈసారి ఎంపీటీసీ పోలింగ్‌కి పింక్, జడ్పీటీసీ ఎన్నికకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్లను ముద్రించాలని కూడా సూచించింది. ఈ మేరకు కలెక్టర్లు, ఆర్వోలకు కూడా తగిన ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో బ్యాలెట్ బ్యాక్సుల సంఖ్య, పోలింగ్ సిబ్బంది, అవసరమైన సామగ్రి, ఇతర సమాచారాన్ని సమాచారాన్ని రూపంలో పేర్కొని ఆ అంశాలను పంపించాలని పంచాయతీరాజ్ శాఖ ఆదేశించింది.

### ఒకరు ఒకే పదవికి దరఖాస్తు చేసేందుకు అర్హులు

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్త నిబంధనలను అమలు చేయాలని ఎన్నికల సంఘం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఒక అభ్యర్థి ఒకటి కన్నా ఎక్కువ పదవులకు పోటీ చేసే అవకాశం ఉండేది. ఇప్పుడు ఆ నిబంధనలను సవరించి ఒకరు ఒకే పదవికి పోటీ చేసేందుకు అనువుగా నిబంధనలు ఖరారు చేస్తున్నట్లు సమాచారం. ఎన్నికల నోటిఫికేషన్ నాటికి ఈ వివరాలను వెల్లడించేందుకు సిద్ధమవుతోంది. ఈసారి ఒక అభ్యర్థి ఒకేసారి జడ్పీటీసీ, ఎంపీటీసీ పదవులకు పోటీ చేసేందుకు అవకాశం లేకపోవడం వల్ల ఎక్కువ మంది నిరాశ చెందే అవకాశం ఉంది. ఒక చోట కాకపోతే మరో చోట గెలిచేందుకు అవకాశం ఉంటుందని భావించే వారు. ప్రభుత్వం తెచ్చే కొత్త నిబంధనల వల్ల ఆ అవకాశం ఉండదని చెబుతున్నారు. బూత్‌ల వారీగా ఓటర్లు ఎంత మంది, అందుకు అనుగుణంగా పోలింగ్ సిబ్బంది వివరాలు పంపించాలని ఎన్నికల సంఘం సూచించడంతో క్షేత్ర స్థాయిలో అధికారులు సిద్ధమవుతున్నారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగానే ప్రతిపాదనలు రూపొందించి ఎన్నికల సంఘానికి వివరించినట్లు తెలుస్తోంది. దీంతో ఆర్‌ఓల స్థాయిలో బ్యాలెట్ బాక్సుల లభ్యత, పోలింగ్ కేంద్రాలు, సిబ్బంది ప్రణాళికపై దృష్టి సారించారు. 2019లో మూడు దశల్లో ఎన్నికలు జరగ్గా ఈసారి రెండు దశల్లోనే ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు పంచాయతీరాజ్ శాఖ ఎన్నికల సంఘానికి తెలిపింది. ఈ సారి ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే దిశగా ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తర్వాతే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ఉంది. ఈ మేరకు ప్రాదేశిక ఎన్నికల నిర్వహణపై జిల్లా స్థాయి అధికాలు ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఎన్నికల చిహ్నం గుర్తింపు పొందని 68 పార్టీలు

స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్ర ఎన్నికల సంఘం తమ వద్ద గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర, ఇతర రాష్ట్రాల్లో రిజిస్టరైన పార్టీలు, వాటికి ఎన్నికల్లో పోటీ చేసే చిహ్నాలను వెల్లడిస్తూ ఈ నెల 10న నోటిఫికేషన్ జారీ చేసింది. ఇదే నోటిఫికేషన్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద గుర్తింపు పొంది, ఎటువంటి ఎన్నికల చిహ్నం పొందని 68 పార్టీల పేర్లను సైతం వెల్లడించింది. జాతీయ పార్టీల జాబితాలో ఆమ్ ఆద్మీ పార్టీ, బిజెపి, సిపిఐ (మార్క్సిస్ట్), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్‌ఎస్) ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.అలాగే రాష్ట్ర పార్టీలుగా ఎంఐఎం,బిఆర్‌ఎస్, తెలుగుదేశం పార్టీ, వైఎస్‌ఆర్‌సిపి ఉన్నాయి. ఇప్పుడు ఆయా పార్టీలు ఎన్నికల్లో ఏఏ సింబల్‌పై పోటీ చేస్తున్నాయో వాటినే కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద గుర్తింపు పొందిన ఇతర రాష్ట్రాల్లో గుర్తించబడిన పార్టీలు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి సింహం గుర్తు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) కంకి, కొడవలి గుర్తు, జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును కేటాయించినట్లు ఎన్నికల సంఘం ఆ నోటిఫకేషన్‌లో తెలిపింది. ఇక రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద రిజిష్టరైన 68 పార్టీలకు ఎన్నికల్లో పోటీ చేసే ఎటువంటి చిహ్నం కేటాయించలేదు.

---



## పూర్తయిన కీలక ఘట్టం

### ఉప్పల్ ఆర్వోబీపై

### గడ్డర్లు బిగించిన రైల్వే అధికారులు

జమ్మికుంట, ఉప్పల్, తెలంగాణవాణి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో ఏళ్ల తరబడి పెండిరగ్ లో ఉన్న జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ పనులకు మోక్షం కలిగింది. ఆర్వోబీ పనుల్లో కీలక ఘట్టమైన గడ్డర్ల బిగింపు పనులను రైల్వే శాఖ అధికారులు కొద్దిసేపటి క్రితం పూర్తి చేశారు. ఉప్పల్ ఆర్వోబీ పనుల్లో గడ్డర్లు బిగింపు పనులే అత్యంత ముఖ్యమైనవి. ఎందుకంటే రైల్వేలను 3 గంటలపాటు నిలిపివేసి ఆ రైల్వే లేన్ పై గడ్డర్లను బిగించాల్సి ఉందన్నారు. అందుకు అవసరమైన క్రేన్ రాష్ట్రంలో అందుబాటులో లేదని చెన్నై నుండి తెప్పించాల్సి ఉందని తెలిపారు. వెంటనే రైల్వే జీఎం, ఏజీఎంతో మాట్లాడిన కేంద్ర మంత్రి తక్షణమే చెన్నైయ్ నుండి క్రేన్ తెప్పించి రైళ్లను ఆపి యుద్ధ ప్రాతిపదికన గడ్డర్లను బిగించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో రైల్వే అధికారులు ఈరోజు ఉదయం చెన్నై నుండి క్రేన్ తెప్పించారు. దాదాపు మూడున్నర గంటలపాటు జమ్మికుంట ఉప్పల్ వైపు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. చెన్నై నుండి తెప్పించిన క్రేన్ తోపాటు అందుబాటులో ఉన్న మరో క్రేన్ సాయంతో గడ్డర్లను బిగింపు పనులు ప్రారంభించారు. మరికొద్దిసేపట్లో ఈ పనులు పూర్తి కానున్నాయి. ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కీలక ఘట్టం ముగిసినందున మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి ఆగస్టు నెలాఖరులోపు ఆర్వోబీని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రైల్వే శాఖ అధికారులు తెలిపారు.

---



### డాక్టర్లు, సిబ్బంది నియామకం బాధ్యత

## రాష్ట్ర ప్రభుత్వానిదే

### కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, తెలంగాణవాణి

డాక్టర్లు, సిబ్బంది నియామకం, సేవలందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ సందర్శించారు.కేంద్ర నిధులతో నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్ నూతన భవనాన్ని కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇకపై ఈ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది నియామకం, మెయింటెన్స్ అంతా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది. పేర్కొన్నారు. వాటిని వెంటనే సమకూర్చి క్రిటికల్ కేర్ బ్లాక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. లేకుంటే ఇంత చేసి వృధా అయ్యే ప్రమాదముందన్నారు. దురదృష్టమేమిటంటే రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల కాకపోవడంతో ఆసుపత్రుల్లో చాలా సేవలు మూలన పడ్డాయి. ఇకపై అట్లా చేయకుండా సకాలంలో నిధులు విడుదల చేసి సేవలకు అంతరాయం లేకుండా చూడాలని కోరారు. విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న అన్నారు. ఎందుకంటే విద్య, వైద్యం చాలా ముఖ్యం. అందుకే మోదీ ప్రభుత్వం ఈ రంగాలకు అత్యంత ప్రాముఖ్యనిస్తోందన్నారు

---

## నూతన రేషన్ కార్డులు

## చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



కోహెడ, తెలంగాణవాణి

కోహెడ మండల కేంద్రంలో రైతువేదిక వద్ద నూతన రేషన్ కార్డులు,కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులు ,చెక్కులు, కాటమయ్య రక్షణ కవచాలు,మహిళలకు వడ్డీలేని రుణాలు చెక్కులు మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలో 39 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామన్నారు. స్టీల్ బ్యాంక్ అందరూ వాడాలని, ప్లాస్టిక్ లో వేడి అన్నం తినడం వల్ల విషం తిన్నట్టే అన్నారు. క్యాన్సర్ ,గర్భసంచి ,డయాలసిస్ ,ఇతర వ్యాధులు వస్తున్నాయని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం వచ్చేవి..ఇప్పుడు ప్రజా పాలన ప్రభుత్వం లో సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు రాలేదు..మేము రాగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నారు. ఈ జిల్లాలో 26 వేల రేషన్ కార్డులు రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న అందరికీ ఇస్తున్నారు. ఈ మండలంలో 1117 కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాముకొత్తగా 1996 మంది రేషన్ కార్డులో పేర్లు యాడ్ అయ్యాయని పేర్కొన్నారు. ఈ మండలంలో 506 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. గత 10 సంవత్సరాల్లో ఈ మండలంలో ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నారు. మహిళల 200 కోట్ల ఉచిత టికెట్ల తో 6800 కోట్ల విలువైన ప్రయాణాన్ని చేశామన్నారు. 41 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ 41 లక్షల 4 వేల 756 రూపాయల చెక్కులను అందించామన్నారు. 200 మందికి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ

---

### జడేజా, సుందర్

## సెంచరీలు

### నాలుగో టెస్టు డ్రా

### 2-1తో ఆధిక్యంలోనే ఇంగ్లండ్



మాంచెస్టర్: తెలంగాణవాణి

టీమిండియా ఓటమి నుంచి గట్టెక్కింది. ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగో టెస్టు డ్రా ముగిసింది. రవీంద్ర జడేజా 107 నాటౌట్ (185 బంతులు: 13ఐ4, 1ఐ4), వాషింగ్టన్ సుందర్ 101 నాటౌట్ (206 బంతులు: 9ఐ4, 1ఐ6) అజేయ శతకాలతో రాణించడంతో డ్రా చేసుకుంది. ఈ ఇద్దరూ ఐదోవికెట్ 203 పరుగులు జోడించి టీమిండియాకు ఓటమి నుంచి తప్పించారు. 174/2 ఓవర్ నైట్ స్కోర్‌తో ఆఖరిరోజు ఆటను ప్రారంభించిన టీమిండియా చివరి రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 145 ఓవర్లలో 4 వికెట్లకు 430 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ డ్రా అయినా ఈ సిరీస్‌లో ఆతిధ్య జట్టు 2-1తో ఆధిక్యంలోనే కొనసాగుతోంది. ఓవర్‌నైట్ బ్యాటర్ కెఎల్ రాహుల్ 90 (230 బంతులు: 8ఐ4) మూడు పరుగులు మాత్రమే జోడించి వెనుదిరిగాడు. బెన్ స్టోక్స్ స్టన్నింగ్ డెలివరీకి ఎల్‌బిగా వెనుదిరిగాడు. చివరి టెస్ట్ ఓవల్ వేదికగా బుధవారం ప్రారంభం కానుంది.

# తెలంగాణ ఉద్యమం నడిపినోళ్లకు ఉత్త చేతులు







**"స్వాతంత్ర సమరయోధుల పట్ల,**
**పాలకుల హామీలు పచ్చి ఏతులు!"**
**ప్రశ్నించిన వాళ్ళ వీపులకు వాతలు!"**
**"అధికార మదంతో రెచ్చిపోయి**
**కూసినవన్నీ,వెకిలి కూతలు!పచ్చి భూతులు!"**

ఆంధ్ర వలస వాదులను వీరోచితంగా ప్రతిఘటించి పోరాడితే తెలంగాణ ప్రజల పరిస్థితి పెంచు మీది నుండి పొయ్యిలో పడ్డట్లయింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగితే,తమ బ్రతుకులు సంపూర్ణంగా బాగుపడుతాయని అచంచల విశ్వాసంతో తెలంగాణ యువత తమ సర్వస్వాన్ని పణంబెట్టి ఉద్యమించింది.కానీ నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైనట్లు, విశ్వసించగూడని జిత్తులమారి,స్వార్ధపర శక్తులను గుడ్డిగా నమ్మి, 6,7దశాబ్దాల పాటు అన్నింటిని పణంబెట్టి పోరాడి తెలంగాణను సాధించి ఈనగాచి నక్కల పాలు చేసి,తాము వీదుల పాలైపోయామని నేడు వారు ఆక్రందిస్తున్నరు.సర్వస్వాన్ని దారపోసి పోరాడి తెచ్చిన రాష్ట్రాన్ని స్వార్థఫర శక్తుల మొండి చేతులకు అప్పగించి,తమకు మిగిలిన ఉత్త చిప్పను చూసుకుని నెత్తీనోరు కొట్టుకుని లభోదిభోమని మొత్తుకుని ఏడ్చిన వెర్రిబాగుల వాళ్లుగా తెలంగాణ ఉద్యమకారులు మిగిలిపోయారు.కెసిఆర్ మాటల్లో గడ్డి వామునంత గాడిదలకు వేసి,గొడ్డి గేదెల వద్ద పాలు పిండడానికి కాలు గాలిన పిల్లిలా కదులుతున్న ట్లు కనిపిస్తున్నదని కొంతమంది తెలంగాణ ఉద్యమకారులు నేటి పరిస్థితులను చూసి తమ మీద తామే,సెటైర్లు విసురుకుంటున్నరు.కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో దశాబ్ద కాలం నుండి తాండవిస్తున్న సామాజిక,ఆర్థిక,రాజకీయ, సాంస్కృతిక,ప్రజాస్వామిక సంక్షోభాన్ని చూసి ధగాపడిన ప్రజలు మింగలేక,కక్కలేక దీనంగా అంగలారుస్తున్నరు.ఆంధ్రవలస వాదుల మీద గెలిచి సరిహద్దులను గీసుకున్న తెలంగాణలో జిత్తులమారి తెలివిని ప్రదర్శించి తెరాస అధికారంలోకి వచ్చింది.తెలంగాణ ప్రజలను మభ్యపుచ్చుతూ,కెసిఆర్ కుటుంబం మాత్రమే రాష్ట్రం యొక్క సకల పార్శ్వాలను శాసించి కోట్లకు పడగలెత్తింది.కానీ ఉద్యమంలో సర్వస్వాన్ని పణంబెట్టి పోరాడిన ఉద్యమకారులు,వారి కుటుంబాలు బికారులై రోడ్డున పడ్డరని అనేక మంది విశ్లేశిస్తున్నరు.ఉద్యమ స్వభావానికి చరమ గీతం పాడి,ఫక్తు జిత్తులమారి రాజకీయ ఎత్తులతో పాలకునిగా ఎదిగిన కెసిఆర్ ఉద్యమ శ్రేణులను పథకం ప్రకారం నిర్వీర్యపరిచి, చెల్లాచెదురు చేసి వారిని అధికారం దరిదాపుల్లోకి కూడా రానీయకుండా గెంటివేసి తెలంగాణ రాజకీయ పునరేకీకరణ పేర ఉద్యమ ద్రోహులనంతా చేరదీసి,తన చుట్టూ మొహరించుకుని,నిరంకుశపు దడి గట్టుకున్నట్లు ప్రచారం ఉన్నది.స్వాతంత్ర సమర యోధుల పాత్ర శక్తివంచన లేకుండా పోషించిన ఉద్యమకారులను అంటుకుంటే మైలపడి పోయినట్లు మడి గట్టుకుని తమకు తీరని ద్రోహం చేశాడని ఉద్యమకారులు వాపోతున్నరు. తెలంగాణలో కొలువు దీరిన కెసిఆర్ ప్రభుత్వం, తెలంగాణ ఉద్యమకారుల మీద ఆంధ్ర వలసవాదులు మోపిన అక్రమ కేసులను ఎత్తివేయక పోగా,ఉద్యమాన్ని ఉగ్రూతలూగించిన అనేక మంది ఉద్యమకారుల మీద విచక్షణా రహితంగా "ఉపా"లాంటి ఉగ్రవాద,దేశద్రోహ కేసులను కూడా మోపింది.ఉద్యమకారులకు కనీస ఉపాధి చూపించక, వారి ముఖాన ఉత్త చేతులు చాపి వారిని దారుణంగా వంచించిన నిన్నటి కెసిఆర్ ప్రభుత్వం మాత్రమే కాదు,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికలకు ముందు ఎన్నో హామీలనిచ్చి ఉద్యమ కారులను ఊరిస్తూ,కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిపోయిన ఉత్త చిప్పను చూపిస్తూ మీన-మేషాలు లెక్కిస్తున్నది.మెల్ల మెల్లగా కాలం గడుపుకొస్తున్నదని గ్రహించిన ఉద్యమకారులు తమను బిచ్చగాళ్ళ స్థాయికి దిగజార్చిన గత పాలకుల తీరు మీద మండిపడుతు, ప్రస్తుత ప్రభుత్వానికి తమ విజ్ఞప్తులు పంపుకుంటున్నరు.తెలంగాణ ఏర్పాటు కోసం రాజీలేని పోరాటం చేసిన కోదండరాం, హరగోపాల్, విమలక్క,గాదె ఇన్నయ్య లాంటి అనేక మంది ప్రజాస్వామిక వాదులు,ఉద్యమకారుల మీద,కెసిఆర్ సర్కార్ ను గడగడలాడించిన ఎస్,ఎస్.యూ.ఐ నేత బల్మూరి వెంకట్,కాంగ్రెస్ వృద్ధ నేత వీహెచ్ లాంటితమ రాజకీయ ప్రత్యర్థుల మీద,పాశవికదాడికి గురి అయిన పాశం యాదగిరి,అవమానింపబడిన గద్దర్, కోదండరాం, అనం చిన్ని వెంకటేశ్వర రావు,తీన్మార్ మల్లన్న,గంజి రఘు లాంటి పాత్రికేయుల మీద,ఏపూరి సోమన్న లాంటి కళాకారుల మీద ఆంధ్ర వలస పాలకులు కూడా పెట్టని ఉపా కేసులను, భౌతిక దాడులను తెలంగాణ పాలకుడు కెసిఆర్ వంచనాత్మకంగా పెట్టిన వైనాన్ని తలుచుకుని కుమిలిపోతున్నరు.ఇలాంటి వారి మీద మోపిన అక్రమ కేసులను ఎత్తివేయడానికి కూడా కాంగ్రెస్ సర్కారుకు లోటు బడ్జెట్టే అడ్డువస్తున్నట్లున్నదని తెలంగాణ బుద్ధి జీవులు ఆశ్చర్యపోతున్నరు.నక్కజిత్తుల రాజకీయ మోసగాళ్లకు అధికారాన్ని అప్పగించి,వారి అసలు రంగు బహిరంగ మయ్యాక,ఒకరిని వదిలేసి మరొకరిని గద్దె నెక్కించి అడుక్కుని తినవలసి వస్తున్నదని ఆక్రందిస్తున్నరు.నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలై పోయినట్లు,ప్రజల త్యాగాలతో గద్దెనెక్కిన వారు,వారి స్వప్రయోజనాలే తప్ప,యేనాడూ ప్రజల ప్రయోజనాలను ఇసుమంతైనా పట్టించుకోని స్వార్ధపరులైన వాళ్ళను, పాలకులుగా తమ నెత్తి మీద పెట్టుకుని బిచ్చగాళ్లుగా అడుక్కుతినడం కన్నా,తామే ప్రత్యామ్నాయమై,తమ ప్రజల ప్రయోజనాలను రక్షించుకోవలసిన అవసరాన్ని గుర్తిస్తున్న చైతన్యం ఇంకా తెలంగాణ ఉద్యమకారులల్లో కనిపించడం లేదు.కేవలం కెసిఆర్ లాంటి పాలకుల మీద దుమ్మెత్తిపోస్తూ,కడుపులో చల్ల కదలకుండా పడకకుర్చీ రాజకీయాలను కొనసాగిస్తున్నరు. ప్రగతికాముక వర్గాలల్లో పుట్టి పెరిగి ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన వాళ్ళేఅయి అత్యంత ప్రగతిశీల దృష్టి కలిగి ఉన్న కొద్ది మంది సంస్కారవంతులు తప్ప అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక మంది ఉద్యమ నేతలే ప్రతిఘాతకులుగా మారిన సంఘటనలు చరిత్రలో కోకొల్లలుగా కనిపిస్తుంటవి.అలాంటి సత్యాన్ని వదిలేసి ప్రగతి నిరోధక వర్గాల్లో నుండి పుట్టి పెరిగిన కెసిఆర్ ఆ ఉద్యమాన్ని నడిపిన వారికి శుష్క వాగ్ధానాలు చేయడంలో,శూన్యహస్తాలు (ఉత్తచేతులు) అందించడంలో ఆశ్చర్య పడవలసింది ఏమీలేదు.అది ఆయన పుట్టి పెరిగిన వర్గపు జాతి లక్షణంగానే భావించాలి.ఉద్యమకారుడినని,చావునోట్లో తలకాయబెట్టి తెలంగాణాను తానే తెచ్చానని ఆయన ఎన్ని గప్పాలు గొట్టినా,పిల్ల చచ్చినా పురిటి కంపు వదిలి పోని ఆయన ఫ్యూడల్ పరిపాలనలో ప్రజాస్వామిక పద్ధతులు గానీ,జన రంజకమైన పరిపాలన కానీ అమలుకాక పోవడంలో ఆశ్చర్యపడవలసింది ఏమీ లేదని అనేక మంది విశ్లేషకులు తమ విశ్లేషణలో తెలియజేస్తున్నరు.ఉద్యమాల నుండి నేర్చిన మెలకువలతో "ఈక పీకి చేతిలో పెట్టి బుర్రు పిట్టలా బురిడీ గొట్టించి భుజం మీది గొంగడి దొబ్బిపోయే నక్కజిత్తుల పాలనను" నడిపించిన తీరును తెలంగాణ సమాజం గుర్తుపట్టింది. కేవలం రాజ్యాన్ని కూలదోయ దలచిన పోరాట వాదులను అణిచివేయడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక గూడచారి విభాగపు స్థాయిని జుగుప్సాకరంగా దిగజార్చి ఆయన ఇతరుల పడక గదుల మీద కూడా గూడచర్యం జరిపాడని నిత్యం మీడియా కోడై కూస్తున్నది.ఆయన ఎలాంటి నీతి,నియమాలకు,సామాజిక విలువలకు కట్టుబడని, ఫాసిస్ట్ శైలిని అమలు చేసి తీరిన వైనాన్ని కళ్ళకు గట్టినట్లు అనునిత్యం మీడియాలో ప్రచారం జరుగుతున్న విషయం అందరికి తెలిసిందే.భారత స్వాతంత్ర సంగ్రామంలో సామ్రాజ్యవాదులను ఓడించి,భారత ప్రజలు సంపన్న వర్గాల చేతికి నాయకత్వాన్ని అప్పగించి గద్దెనెక్కించినట్లే,నేడు తెలంగాణ ప్రజలు కూడా తమ చేతిలో ఉంచుకోవలసిన నాయకత్వ స్థానాన్ని,రాజకీయ చొరవను కెసిఆర్ అనే ప్రాంతీయ భూర్జువా చేతికి అప్పగించి ఆయనను గుదిబండగా తమ మెడలో వేసుకుని తీరిన విషయాన్ని చూసి కొత్తగా ఆశ్చర్యపోవలసిన అవసరం ఏమిలేదని,సంపన్న వర్గాల స్వభావాన్ని సరిగ్గా అర్థం చేసుకోలేకపోయిన ఉద్యమకారుల అవగాహన రాహిత్యం తప్ప అందులో ఎంత మాత్రం వింత లేదని కమ్యూనిస్టులు వివరణాత్మకంగా విశ్లేశించిన విషయం మనకు తెలిసిందే. తెలంగాణ ఉద్యమానికి నాయకునిగా మారిన కెసిఆర్ ఫ్యూడల్ంక్యాపిటలిస్ట్ సమ్మిళితమైన ఒక హైబ్రిడ్ రాజకీయ స్వభావాన్ని,ఆంధ్రంతెలంగాణ సాంస్కృతిక వింత శైలిని వంటబట్టించుకుని ఉద్యమకారులను ఒకే దగ్గర ఉంచితే తన దివాళాకోరు పాలనకు వెంటనే చరమగీతం పాడే ప్రమాదం పొంచి ఉన్నదని అనుమానించి ఉద్యమకారులను,పాలన సౌలభ్యం పేర కొత్త జిల్లాలు సృష్టించి ప్రజలను వికేంద్రీకరించి పాలనలో చాణక్యుని తలదన్నిన కౌటిల్యాన్ని ప్రదర్శించినట్లు అనేక మంది విశ్లేషకులు తమ కథనాల్లో వినిపించారు.రెండవసారి ఎన్నికల గడువు రాకముందే నిఘావర్గాల సమాచారంతో ఓటమిని అంచనావేసి కేంద్రంతో కుమ్మక్కై ముందస్తు ఎన్నికలతో జరిగి తీరవలసిన ఓటమిని తప్పించుకుని అధికారంలోకివచ్చాడు.తెలంగాణ ఉద్యమకారులకు అనేక హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను ఉట్టి మాటలు చెప్పుతూ చేతులు దులుపు కుంటున్నది. అది అవాంచనీయమైన రీతిని ప్రదర్శిస్తున్నది.కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల సమన్వయకర్త జయంతి నటరాజన్,కాంగ్రెస్ అది నాయకుడు రాహుల్ గాంధీ,అయినా విజ్ఞత ప్రదర్శించి తెలంగాణ ఉద్యమకారుల సమస్యను పరిష్కరించడంలో వారు విఫలమయ్యారు.వారు కాస్త విజ్ఞతను ప్రదర్శించి తెలంగాణ ఉద్యమ కారులను సమైక్యం చేస్తే ఆయన నడిపే దేశవ్యాపిత ప్రజా ఉద్యమాన్ని శక్తివంతం చేయవచ్చు.ఈ దేశంలో పరిస్థితులను చక్కదిద్దడానికి,సమరశీలత, ధర్మబద్ధత,అకుంటిత దేశభక్తిని పునికి పుచ్చుకున్న తెలంగాణ ప్రజానీకం యొక్క సంపూర్ణ సహకారం తప్పకుండా ఆయనకు వెన్నంటి ఉండవలసిన అవసరం ఉన్నది.నిజా యితీ,దీరోదాత్తత లేని సైన్యాలు,తమ రాజకీయ ప్రత్యర్థులను ఓడించలేవు.తమను నమ్ముకుని యుద్ధంలోకి దిగిన ఎవరిని కూడా పాలకులుగా గద్దెనెక్కించజాలవు.అందుకే సమరశీలతను,ప్రగతి కాముకతను,అత్యంత పుష్కలంగా కలిగి ఉన్న తెలంగాణ ప్రజల ఉద్యమానికి దీరోదాత్తమైన నాయకత్వాన్ని అందించిన ఉద్యమకారులను పిలిచి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రమే కాదు,ప్రత్యేక చొరవ చేసి, జయంతి నటరాజన్, రాహుల్ గాంధీలు వారితో చర్చించి,ప్రతీ సమస్యను పరిష్కరించాలి.తెలంగాణాలో ప్రభుత్వం మీద ప్రజలకు, ఉద్యమకారులకు నమ్మకం సడలిపోకుండా,వారు తమ వంతు కర్తవ్యాన్ని పరిపూర్తిచేయాలి.ప్రజల నెత్తిమీద విచ్చు కత్తుల్లా అక్రమ కేసులు వేలాడదీసి ఉంచి,వారిని భయభ్రాంతుల్లో అదిమిపెట్టి వారి కదలికలను కట్టడి చేసి తన పరిపాలనను కొనసాగించాలని చూసే పాలకుడు ఎవడైనా కావచ్చు గాక అతను అత్యంత అసమర్ధుడు,పరమ దౌర్భాగ్యుడైన ఓ పిరికిపంద మాత్రమే తప్ప ఎట్టి పరిస్థితిలో దీరోదాత్తుడు కాజాలడని చారిత్రక సత్యాలు, ప్రజాస్వామ్య సిద్ధాంత మూల సూత్రాలు బోదిస్తుంటవి.అందుకే,గతకాలపు నిరంకుశ రీతిని విరోధించి,లొసుగులను అదిగమించి ప్రజాస్వామ్య విలువలను, ప్రజలకు జనరంజకమైన పాలనను అందించాలనే విషయం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,కాంగ్రెస్ అదినాయకులు రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గేలకు తెలియనిది కాదు.కాంగ్రెస్ పార్టీ,తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఉపాధి కలిపించడానికి చిత్తశుద్ధిని ప్రదర్శించాలి. ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తే,అదినే త్రి సోనియా జోక్యం చేసుకోవాలి. అన్ని రకాల విరుద్ధ శక్తుల మెడలు వంచి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీని అడ్డుకునే శక్తి ఎవరికీ లేదనే విషయం తిరుగులేని సత్యం.ప్రాంతేతర పాలకులతోనే కాదు,ప్రాంతీయ పాలకుని ధ్వారా కూడా వంచించబడిన తెలంగాణ ప్రజలకు ఒక నమ్మకాన్ని కల్పించవలసింది కూడా కాంగ్రెస్ అదినాయకత్వమే,ఒక్క మాటలో చెప్పాలంటే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనుమంతరావు మీద కెసిఆర్ మోపిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆయన చేస్తున్న విజ్ఞప్తి అరణ్య రోదనగా కొనసాగుతున్న విషయం అందుకు మచ్చుతునకగా,చెప్పవచ్చు.రాష్ట్ర కాంగ్రెస్ లో,మంత్రి వర్గంలో ఏ ఒక్కరికి కూడా ప్రజల బాధలు పట్టని రీతికి అది పరాకాష్టగా చెప్పవచ్చు."తెలంగాణ ఉద్యమకారులను, స్వాతంత్ర సమరయోధులుగా పరిగణించి, యుద్ధప్రాతిపధికన వారికి సముచితమైన పునరావాసం కల్పించాలి!. "అందుకే "హరిజన, గిరిజనులను, స్త్రీలను,భూములను చెరబట్టిన కీచకులకు సంబంధించిన కేసులను మినహాయించి,యావత్ తెలంగాణ ప్రజల మీద గత పాలనలో మోపబడిన అక్రమ కేసులన్నింటి మీద సార్వత్రిక క్షమాబిక్ష ప్రకటించాలి. ఎందుకంటే?వాటి ద్వారా ప్రభుత్వానికి ఒనగూడేదేమి లేదు.కేసులు నడపడానికి కాగితాల కోసం వృధా చేస్తున్న దండుగ మారి ఖర్చును,తగ్గించుకోవచ్చు!పైగా ప్రజల హృదయపూర్వక ఆధరాభిమానాలను పొందవచ్చు.తెలంగాణప్రజల మీద ఇలాంటి దారుణ చిత్రహింసల భారాన్ని మోపిన గత పాలకున్ని ఓ దివాళాకోరు రాజకీయవాదిగా విశ్లేషిస్తున్న ప్రస్తుత ముఖ్యమంత్రికి,ఉద్యమకారుల యెడల గత పాలకుడు చేసిన ద్రోహాన్ని ఆయన పాలనలో ఉత్పన్నమైన అసమంజసమైన సకల సంక్షోభాలను సత్వరం పరిష్కరించవలసిన అవసరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోక పోవడం తప్ప ఆయనకు అర్థం కాకపోవడం అంటూ ఏమీ లేదు.పరిష్కరించాలని ఆయన తలచుకోక పోవడమే,తప్ప రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవ ఉంటుందా?"తమను నిర్ధాక్షిణ్యంగా మోసగించిన కెసిఆర్ ను, ఆయన పార్టీ బిఆరెస్ ను చాపక్రింద నీరులా,జొరబడి తెలంగాణలో మట్టి గరిపించి కాంగ్రెస్ కు పట్టం గట్టిందే తెలంగాణ ఉద్యమ కారులని"! రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలి.కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన మరుక్షణమే ప్రభుత్వాన్ని కూలదోస్తామని బిఆరెస్ నాయకత్వం అడ్డూ,అదుపులేని బెదిరింపులకు దిగింది.మా ప్రభుత్వం మీద బట్టగాల్చి మీదేస్తున్నదని, అడ్డగోలు బెదిరింపులకు దిగుతున్నదని కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది.బిఆరెస్ చేస్తున్న దుష్ప్రచార దాడిని తిప్పికొట్టడంలో కొద్ది మంది ముఖ్యులు మినహా మెజారిటీ కాంగ్రెస్ కార్యకర్తలు ఇప్పటికీ కాళ్లీడుస్తున్నరు.బిఆరెస్ జిత్తులమారి ఎత్తుగడలను సమర్ధవంతంగా తిప్పికొట్టడానికి సరైన యోధులు తెలంగాణ ఉద్యమకారులు మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకోవాలి.వారి సహకారం ఉండాలంటే జనరంజకమైన పాలనతో పాటు ఉద్యమకారుల సంక్షేమం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ నాయకత్వాన్ని డిమాండ్ చేస్తున్నరు.అప్పుల కుప్పగా మారిన రాష్ట్రంలో,అనుభవరాహిత్యం,అస్తవ్యస్థ విధానాలు,దాపురించిన ఖాళీ ఖాజానా తదితరాల మూలంగా ప్రభుత్వం మీద ప్రజలకు సన్నగిల్లుతున్న విశ్వాసాన్ని చేజారుతున్న ప్రతిష్టను కాంగ్రెస్ పార్టీ తిరిగి పునఃప్రతిష్టించుకోవాలి.తెలంగాణ రాష్ట్రంలో కాలేశ్వరాలు, కూలేశ్వరాలు తదితర ప్రాజెక్టులు గట్టిన గుత్తేదార్లు,హైదరాబాద్ లోని భూములను చెరబట్టిన కబ్జాకోర్లు కుమ్మక్కయ్యారు.హైదరాబాద్ లో మెట్టబెట్టిన సెటిలర్ల ఓట్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ కోసం కావలసిన ఎంపీ,ఎమ్మెల్యేల సీట్లను చేతిలో పట్టుకుని, బేరసారాలను నడిపి ప్రభుత్వాలను ప్రభావితం చేసే స్థితికి ఆంధ్ర రాజకీయ దళార్లు చేరుకున్నరు.ఇక్కడి రాజకీయ,వ్యాపార వ్యవహారం అంతా,ఆంధ్ర బాబుల అదుపాజ్ఞల్లోనే నడుస్తున్నది.ఒక్కమాటలో చెప్పాలంటే, ఆంధ్ర,తెలంగాణ వ్యాపార్లు పెత్తందార్లు పెనవేసుకుని పోయి మీదికి కయ్యం,లోపల గాడమైన వియ్యం కొనసాగుతున్నది. పవిత్రమైన జిగురు అంటించి అతికించి ఉంచిన వారి బంధం ఎంత బలవంతంగా విడదీసినా,విడిపోని(అపవిత్ర)బంధం ఇరు ప్రాంతాల పెత్తంధారుల మధ్య ధ్రుడంగా పెనవేసుకునిపోయి కొనసాగుతున్నది.గెట్లు నాటుకున్న తెలంగాణలో ఉద్యమ కారులవి మాత్రమే కాదు,ప్రజల బతుకులు కూడా చట్టుబండల పాలైపోయి ఆటుపోట్లన్నీ అప్పటి లాగే,ఏడుపు తూడుపులన్నీ ఎప్పటి లాగే అట్లనే కొనసాగుతున్నవి.అయితే పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లు లేదు. బోయుడు గొంగడి అక్కడ వేసి దొంగల్లో కలిస్తే,గొంగడిని చెదలు తింటున్నది,గొర్లను తోడేలు తింటున్నది.వివిధ రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న దివాలాకోరు రాజకీయ విధానాల వల్ల తెలంగాణలో అనూహ్యంగా ఉత్పన్నమై కొనసాగుతున్న నేటి అవాంచనీయ పరిస్థితులకు సంబంధించిన పరిణామాత్మక మార్పులు భవిష్యత్తులో తగిన విధమైన గుణాత్మక మార్పులకు, అనూహ్యమైన పరిణామాలకు దారి తీయవచ్చు.కాలాన్ని కట్టడి చేయడం,జరిగే సామాజిక విస్ఫోటనాన్ని ఆపడం ఎవ్వరి తరం కూడా కాకపోవచ్చు.ఎందుకంటే సమాజ పరిణామ క్రమంలో చిన్న చిన్న సంఘటనలే పెను మార్పులకు దారితీయవచ్చు.అందుకే తెలంగాణ రాజకీయ పార్టీల,తెలంగాణ ప్రజల, తెలంగాణ ఉద్యమకారుల భవిష్యత్తు కార్యాచరణను రాబోయే కాలంలో తెలంగాణ పాలకులు పాటించే విజ్ఞత,వారు అనుసరించే విధానాలు,వారు అందించే పరిపాలన మాత్రమే నిర్ణయిస్తుంది.



ఎస్సార్ యాదవ్
(సీనియర్ జర్నలిస్ట్,సామాజిక,రాజకీయ విశ్లేషకులు)

## కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

### -దరిపల్లి ప్రవీణ్ కుమార్



చౌటుప్పల్, జులై 27 (తెలంగాణ వాణి విలేకరి)

కుమ్మర్లు ఆర్థికంగా, విద్య, వైద్య, రాజకీయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం కో కన్వీనర్ గోపాల్ ఇతర సభ్యులతో కలిసి చౌటుప్పల్ మండలం నూతన కమిటీ ఏర్పాటు కోసం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లను పూజారిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను కులం బీసీ-బి నుండి బీసీ-ఏ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుమ్మర్లకు పింఛన్లు అందించాలని కోరారు. కుండలు తయారు చేసే మట్టిని ఉచితంగా వారికి అందించాలని కోరారు. నూతన కమిటీ ఏర్పాటును శుక్రవారం ఆగస్ట్ ఒకటో తారీకు చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అధిక సంఖ్యలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ లో సభ్యులుగా కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడూరి డిసిఎం ఆంజనేయులు, చినగారి బలరాం, సత్యనారాయణ, గుమ్మడల్లి భాస్కర్, సిలివేరు శ్రీనివాస్, చిన్న కొండూరు మాజీ ఉప సర్పంచ్ తీగుళ్ళ చంద్రయ్య, తీగుళ్ల నరసింహ, సిలివేరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య రాజకీయా రణభేరి
## విజయవంతం చేయాలి.

తుంగతుర్తి :జులై 27( తెలంగాణ వాణి ప్రతినిధి)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి ఆర్య వైశ్య సంఘ మండల అధ్యక్షులు ఈగ నాగన్న ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఆగస్టు 3న జరిగే వైశ్య రాజకీయ రణ భేరి విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం ఆర్యవైశ్య సంఘం నాయకులు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ వైశ్య జనాభా దామాషా ప్రకారం స్థానికసంస్థల ఎన్నికల తో పాటు, ఎమ్మెల్యే ,ఎంపీ ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని, ఆర్యవైశ్య కార్పొరేషన్ కు 500 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు తాడికొండ సీతయ్య ,బండారు దయాకర్ ,ఓరుగంటి శ్రీనివాస్, తల్లాడ కేదారి ఈగలక్ష్మయ్య ,గోపారపు సత్యనారాయణ ,మా శెట్టి వెంకన్న ఓరుగంటి అశోక్, ఇరుకుల రాజేంద్రప్రసాద్ ఓరుగంటి సుభాష్, తల్లాడ శ్రీను, తల్లాడ నారాయణ ,బుద్ధ వీరన్న , బండారు నాగన్న, కాసం రాములు ఈగ సత్తయ్య, తల్లాడ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారుల ఫోరం
## ఉమ్మడి వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

హనుమకొండ జులై 27 (తెలంగాణ వాణి టౌన్)



వరంగల్ లోని కాశిబుగ్గ స్కాలర్ స్కూల్ ఆవరణంలో జరిగింది. ఈ సమావేశముఓడపల్లి శ్యామ్ కృష్ణ అధ్యక్షతన జరిగినది ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆగస్టు 11 న వేయి స్తంభాల గుడి నుండి ఏకశిలా పార్కు అమరవీరుల స్తూపం వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్ల ఆఫీసుల వరకు శాంతి ర్యాలీ నిర్వహించడం కోసం తీర్మానించనైనది . ఈ సమావేశం శ్యామ్ కృష్ణ అధ్యక్ష తన జరిగినది. ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వరంగల్ జిల్లాలో ఈనెల 11వ తేదీ సోమవారం రోజున వేయి స్తంభాల గుడి నుండి అమరవీరుల స్తూపం వరకు పాదయాత్ర చేయడం కొరకు తీర్మానించడం అయినది. ఈ కార్యక్రమంలో నందగిరి రజినీకాంత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల జయ ,రాష్ట్ర కార్యదర్శి మహిళా సంధ్యా రెడ్డి , కందగట్ల మోహన్ ఉమ్మడి జిల్లా మీడియా కన్వీనర్, వరంగల్ జిల్లా కన్వీనర్ ఓడ పెల్లి శ్యామ్ కృష్ణ, హనుమకొండ జిల్లా కన్వీనర్ అనుముల రమేష్, నిమ్మల మనోహర్,రాష్ట్ర కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు , ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి సదానందం, హనుమకొండ జిల్లా కార్యదర్శి ముద్దసాని వెంకటేశ్వర్లు, మహబూబ బాద్ జిల్లా అధ్యక్షులు,ఆరు జిల్లాల ఉద్యమ నాయకులు హాజరైనారు.

తెలంగాణ వాణి
సోమవారం 28 జులై 2025

# మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం



**-బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

బెల్లంపల్లి,జూలై 27 (తెలంగాణ వాణి):

ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఆర్. పి. గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సంబరాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, బెల్లంపల్లి మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డు గల అభ్యర్థులు పథకాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వాటితో పాటు కార్డులో సభ్యుల చేర్పుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. మీ -సేవా కేంద్రాల ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పాత రేషన్ కార్డులలో పేర్లు కలిగి ఉండి, వివాహం అనంతరం నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా ముందు తమ పాత రేషన్ కార్డులో వివరాలు తొలగించుకోవాలని తెలిపారు. వివరాల తొలగింపు అనంతరం నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను ఆర్.ఐ., తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ స్థాయిలలో పరిశీలించి మంజూరు కొరకు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మండలంలో 1 వేయి 509 నూతన రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, 2 వేల 806 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్పించడం జరిగిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అందని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఒక రేషన్ కార్డు నుండి ఒక విద్యుత్ కనెక్షన్ కు మాత్రమే పథకం వర్తిస్తుందని తెలిపారు. 500 రూపాయలకు రాయితీ సిలిండర్ పథకంలో ఆధార్ అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారతకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బెల్లంపల్లిలో 25 కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని, 2024- 25 సంవత్సరానికి గాను 6.76 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు,రుణభీమా పథకంలో13 మందికి 30.17 లక్షల రూపాయలు, ప్రమాద భీమా క్రింద 4 మందికి 40 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. స్త్రీ నిధి పథకంలో 16.49 కోట్ల రూపాలు లక్ష్యం కాగా 6.8 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో బెల్లంపల్లిలోని 47 వేల 500 మంది రైతుల ఖాతాలను 70 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. గృహ జ్యోతి పథకంలో 32 వేల 891 యూనిట్లు అందించడం జరిగిందని, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు పథకం కొరకు 300 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4 వేల 565 రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలుచేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందించి ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామని తెలిపారు.అనంతరం స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం చెక్కులు, రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా ఫీట్లను పంపిణీ చేశారు.తదనంతరం జిల్లా కలెక్టర్ బెల్లంపల్లి మండల కేంద్రంలోని 100 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సై చేతుల మీదుగా బాధిత కుటుంబానికి చెక్కు పంపిణి

మందమర్రి టౌన్ జులై 27 (తెలంగాణ వాణి విలేకరి)

మందమర్రి యాపల్ కు చెందిన జవాజి శ్రీనివాస్ కుమారుడు శ్రీశాంత్ కు బ్రేయిన్ ట్యూమర్ రాగ నిరుపేద కుటుంబం కావడం తో మేముసైతం సంస్థ విరాళాలు 5,000 వేల విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మందమర్రి ఎస్సై రాజశేఖర్ చేతుల మీదుగా జవాజి శ్రీనివాస్ మిత్రుడు అలివెల్లి రాజిరెడ్డికి ఐదువేల రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బుబత్తుల శ్రీనివాస్,కమిటీ సభ్యులు అంకతి భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

ఎల్లారెడ్డి జులై27 తెలంగాణ వాణి ప్రతినిధి



ఎల్లారెడ్డి మండలం బిక్నూర్ గ్రామానికి చెందిన సాయవ్వకు ఇద్దరు కూతురు సంతానం పెద్ద కూతురు వివాహం అవడంతో ప్రస్తుతం ఇంటివద్ద సాయవ్వ తన చిన్నికూతురైన సౌందర్య(20),తన భర్త అబ్రహం ఇంటి వద్ద ఉంటున్నారు ఈనెల తేదీ 20 నా ఆదివారం కావడంతో చర్చికి వెళ్లి వద్దామని సాయవ్వ తన చిన్న కూతురు సౌందర్యం అడగగా నువ్వు వెళ్ళు నేను తర్వాత వస్తాను అనగా సాయవ్వ చర్చికి వెళ్లి తిరిగి మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో తన కూతురు సౌందర్య కనిపించలేదని వెంటనే చుట్టుపక్కల తెలిసిన వారి వద్ద సాయవ్వ మరియు ఆమె కుటుంబ సభ్యులు కుటుంబ సభ్యులు వెతికగా ఆమె ఆచూకీ లభించకపోవడంతో ఎల్లారెడ్డి పీఎస్ కు వచ్చి సాయవ్వ ఫిర్యాదు చేయగా సాయవ్వ ఫిర్యాదు మేరకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

## పేకాట కేసులో ఏడుగురు అరెస్ట్



మందమర్రి టౌన్ జులై 27 (తెలంగాణ వాణి విలేకరి)

మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని మందమర్రి పట్టణం శాంతినగర్ కాలనీలో గల శివ అనే వ్యక్తి ఇంట్లో పేకాట ఆడుతున్న స్థావరంపై ఆదివా రం దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని, వారి వద్ద నుండి రూ. 38,150 రూపాయల నగదు, 06 సెల్ ఫోన్లు, 02 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.అంతేకాకుండా, తన నివాసంలో పేకాట ఆడేందుకు అనుమతి నిచ్చి వారి నుండి కమీషన్ వసూలు చేస్తున్న ఇంటి యజమాని శివపై కూడా కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.అరెస్ట్ అయిన వారిలోకట్టా దుర్గారావు,దాసరి నర్సయ్య,పుడమ శివ, గరిక కుమార్,మేకల రాజశేఖర్,కట్టా రమణ, తన్నీరు రవి ఉన్నట్లు తెలిపారు.ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బంది ఏఎస్ఐ మిలింద్ కుమార్, కానిస్టేబుళ్ళు శ్రీనివాస్, రాకేష్, విశ్వనాథ్, కృష్ణ, చైతన్యలను సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి అభినందించారు.

## అప్రమత్తంగా ఉండాలి

నిజామాబాద్ జులై 27:(తెలంగాణ వాణి ప్రతినిధి)

నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, తెలిపారు.జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో వర్షాలు పడుతున్న నేపధ్యంలో నీటి నిల్వలు లోతట్టు ప్రాంతాలలో వరద ముప్పు ఏర్పడే అవకాశంఉంది. చెరువుల క్రింది భాగంలోమత్తడి పోస్తుంది, కావున అటువైపు వెళ్లకుండా దూరంగా ఉండాలి స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి, పిల్లలకు నీటి లోతు తెలవనందున అందులోకి జారీ చనిపోవడం జరుగుతుందని, రోడ్డు పై చెట్లు విరిగి పడిపోవడం జరుగుతుంది. ప్రతీ ఒక్కరు వేళ్లే మార్గాంలో అప్రమత్తంగా ఉండాలని, ద్విచక్ర వాహనాదారులు తప్పకుండా హెల్మేటు దరించాలని, ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా వారు తమ పరిధిలోని సంబందిత పోలీస్ వారికి లేదా డయల్ 100కు సమాచారం అందించగలరని తెలిపారు. ప్రజల కోసం నిర్విరామంగా కృషి చేయడానికి పోలీస్ సిబ్బంది ఎల్లవేళల సిద్దంగా ఉన్నారని తెలిపారు.

గులాబీ జెండా తోనే

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలి**



మొగుళ్ళపల్లి జూలై 27(తెలంగాణ వాణి ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మొగుళ్లపల్లి మండలంలోని ఇసిపేట మాజీ సర్పంచ్ కుడారి కొమురయ్య స్మారక విగ్ర ఆవిష్కరణ అనంతరం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బి ఆర్ఎస్ పార్టీతో మరియు కల్వకుంట్ల చంద్రశేఖర రావు తోనే సాధ్యమవుతుందని వారు అన్నారు. ఆదివారం మొగుళ్ళపల్లి మండలంలోనిల లక్ష్మీ సాయి గార్డెన్ లో ఆయన మాట్లాడుతూ. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మొగుళ్ళపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఎంపీటీసీలు జడ్పీటీసీలు మున్సిపల్ చైర్మన్లు పేసెల్ చైర్మన్ డైరెక్టర్లు సర్పంచులు ఉపసర్పంచులుగా బి ఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి రాబోయే 2025 లో రాష్ట్రంలో బి ఆర్ఎస్ అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మన అభ్యర్థులను గెలిపించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావును ముఖ్యమంత్రి చేసే బాధ్యత ప్రతి ఒక కార్యకర్త తీసుకోవాలని అప్పటివరకు విశ్రమించకుండా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో నేడు పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేకుండా కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ నాయకులేనని ఆ పార్టీని బొంద పెట్టే శక్తి బి ఆర్ ఎస్ కార్యకర్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. 100 హామీలు ఇచ్చి ఒక్క హామీని నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీని మళ్లీ ఒకసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని మొగుళ్లపల్లి మండల ప్రజలకు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో రాబోయే 2025 ఎన్నికల్లో గండ్ర వెంకట రమణారెడ్డిని గెలిపించుటకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వారు కోరారు. పార్టీలో చిన్న చిన్న అంతర్గత గొడవలు ఎవరికి ఉన్న కుటుంబ సభ్యులుగా వ్యవహరించి సమన్వయపరచుకొని ముందుకు సాగాలని కోరారు ఇంతకుముందు 2023లో మా కోసం పని చేశారు కానీ నేడు మీ కోసం పనిచేస్తుటకు మిమ్మల్ని సర్పంచులుగా ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా ఎంపీపీలుగా గెలిపించుట కోసం నేను పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈరోజు సోషల్ మీడియాలో పార్టీ కోసం పనిచేస్తున్న కొంతమంది మిత్రులను పోలీసులు అక్రమ కేసులతో బెదిరిస్తున్నారని ఆ బెదిరింపులకు ఎవరు భయపడద్దని రేపు రాబోయే 2025 ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు సోషల్ మీడియా మిత్రులను ఇబ్బంది పెట్టిన అధికారుల సంగతి చెప్పుదామని ధైర్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దృష్టి కేంద్రీకరించకుండా బి ఆర్ఎస్ పార్టీ నాయకులను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని రెండు సంవత్సరాల పరిపాలనలో కనీసం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని దుర్మార్గమైన పరిపాలన చేస్తున్నారని వారు అన్నారు. రైతులకు సరిపడా ఎరువులను అందించలేని దుస్థితిలో కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతుందని ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని మహిళలను మోసం చేసి నేటికీ ఒక్క రూపాయి ఏ మహిళకు ఇచ్చిన దాఖలాలు లేవని మరియు కనీసం వృద్ధాప్య మరియు వికలాంగుల పింఛన్లు కరెక్ట్ టైం కు ఇవ్వకుండా రెండు నెలలు ఏవి కొట్టారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు సైనికుల కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శాసనమండలి సభ్యులు బండ ప్రకాష్ సత్యవతి రాథోడ్ మాజీ ఉపముఖ్యమంత్రి తాడికొండ రాజయ్య వినయ్ భాస్కర్ పెద్ది సుదర్శన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి సాంబారి సుబ్బారావు తో పాటు రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు ఆయా మండలాల మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ఉపసర్పంచులు ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్




నిజామాబాద్, జూలై 27 : (తెలంగాణ వాణి ప్రతినిధి)

గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం కోసం నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 60 మంది అభ్యర్థులకు గాను, 46 మంది హాజరయ్యారని, 14 మంది గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన థియరీ పరీక్షకు 305 మంది అభ్యర్థులకు గాను 271 మంది హాజరయ్యారని, 34 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. కాగా, లైసెన్స్డ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ లో జరిగే ప్లాటింగ్ పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గట్టి పోలీసు బందోబస్తు నడుమ ఎలాంటి కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహిస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.





## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక..

కరీంనగర్ టౌన్:జూలై 27 (తెలంగాణ వాణి)

కరీంనగర్ నగరంలోని మార్కండేయ నగర్ రాంనగర్ ప్రగతి నగర్ సప్తగిరి కాలనీ శివనగర్ సంబంధించిన 15వ డివిజన్ పద్మశాలి సంఘం ఎన్నికలను మార్కండేయ సాయిబాబా ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించగా నూతన అధ్యక్షులు గా తెల్ల రమేష్,ప్రధాన కార్యదర్శిగా చెరుకు మధు,ఉపాధ్యక్షులుగా వేముల వెంకటేశం సహాయ కార్యదర్శిగా దుస రాజశేఖర్, కోశాధికారి కురిక్యాల శ్రీనివాస్, ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.వీరి పదవి కాలం మూడు సంవత్సరాలు ఉంటుందని ఎన్నికల అధికారులు తెలపడం జరిగింది.గెలుపొందిన నూతన ఎన్నికైన నేతలు మాట్లాడుతూ నా గెలుపుకు కృషిచేసిన మా 15 వ డివిజన్ పద్మశాలి గౌరవ సభ్యు లందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## నల్గొండ గద్దర్ కు వెలిచాల రాజేందర్ రావు సన్మానం

**- హైదరాబాదులోని వెలిచాల స్వగృహానికి ఆహ్వానం..**

**-వారిలో మరింత స్ఫూర్తి నింపాలని రాజేందర్ రావు గద్దర్ కు సూచన**



కరీంనగర్:జూలై 27(తెలంగాణ వాణి ప్రతినిధి)

కలలు అన్నా, సాహిత్యం అన్నా..కళాకారులు అన్నా..వెలిచాల కుటుంబానికి మొదటి నుండి ఎంతో మమకారం.. ప్రత్యేక అనుబంధం.మాజీ ఎమ్మెల్యే,సీనియర్ కాంగ్రెస్ నేత వెలిచాల జగపతిరావుకు మొదటి నుంచి వారంటే ఎన లేని అభి మానం..కలలు సాహిత్యం. కళాకారులపై అదే ఆత్మీయత అదే అభిమానాన్ని జగపతిరావు కుమారుడు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజ కవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం నల్గొండ గద్దర్ గా పేరు గాంచిన ప్రముఖ తెలంగాణ ఉద్యమ గాయకుడు నర్సన్నను హైదరాబాద్ లోని వెలిచాల రాజేందర్ రావు వారి స్వగృహానికి అతిథిగా ఆహ్వా నించారు.దీంతో తన ఇంటికి వచ్చిన నరసన్నకు రాజేందర్ రావు ఆత్మీయంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో నరసన్న యువత గంజాయి కి దూరంగా ఉండాలనే ఉద్దేశంతో " వద్దురా తమ్మి గంజాయి జోలికి" అనీ పాడిన పాటను గుర్తు చేస్తూ వెలిచాల రాజేందర్ రావు ప్రత్యే కంగా అభినందించారు.యువత డ్రగ్స్,మత్తు పదార్థాలకు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా వారిలో స్ఫూర్తి నింపేలా ఇలాంటి అద్భుతమైన పాటలు మరిన్ని పాడాలని రాజేందర్రావు నల్లగొండ గద్దర్ కు సూచించారు.యువత కష్టపడి చదువుకొని ఆర్థికంగా జీవితంలో నెలదొక్కుకునేలా పాటల ద్వారా వారిని ప్రోత్సహిం చాలని పేర్కొన్నారు.నరసన్న తద్వారా మరింత మంచి పేరు తెచ్చుకోవాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు.నరసన్న తమ కుటుంబానికి మొదటి నుంచి ఎంతో ఆత్మీయుడని,వారి పాటలు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా మంచి ప్రేరణ కలిగిస్తున్నాయని రాజేందర్రావు పేర్కొన్నారు.ఆయన పాటలు అంటే ప్రజల్లో ఎంతో క్రేజ్ ఉందని తెలిపారు.అదే ఒరవడితో రానున్న రోజుల్లోనూ మరిన్ని మంచి పాటలు పాడుతూ సమాజానికి సరికొత్త సందేశాన్ని ఇవ్వాలని రాజేందర్రావు కోరారు. రాజేందర్ రావు చేసిన సత్కారంపై నల్లగొండ గద్దర్ నరసన్న ఆనందం వ్యక్తం చేశారు.

## దేవరకొండ పట్టణంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



దేవరకొండ జులై 27( తెలంగాణ వాణి ప్రతినిధి)

దేవరకొండ పట్టణంలోని ఆవుసలి బజార్ లో టి యు ఎఫ్ ఐ డి సి నిధుల నుండి మంజూరు అయిన 1.35 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఎస్టి, ఎస్సీ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన బీజేపీ నాయకులు



హుస్నాబాద్ జూలై 27(తెలంగాణ వాని ఆర్. సి)

హుస్నాబాద్ పట్టణంలోని రెడ్డి కాలనీలో బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ ఇంటి వద్ద భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించి, వారి సందేశాన్ని వినడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ దేశంలో ప్రగతికి, అభివృద్ధికి పాటు పడుతున్న అనేక మంది చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మద్దతుగా నిలిచారని, గోవాలోని పనాజీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఉదృతంగా ఆరు రకాలుగా చెత్తను వేరు చేస్తూ, పరిశుభ్రతను పాటిస్తూ, అందరికి ఆదర్శంగా నిలుస్తు న్నారన్నారు. ప్రతి నెల మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా గోప్ప సందేశాలను ఇస్తూ, దేశ ప్రజలకు నేనుంనా అని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు తోట సమ్మయ్య, గాదాసు రాంప్రసాద్, సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, బోడిగే వెంకటేష్, ఆశాడపు శ్రీనివాస్, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, బీజేపీ నాయకులు పోగుల రవీందర్ , పోలోజు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంగారెడ్డికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక



జహీరాబాద్/టౌన్: జూలై 28(తెలంగాణ వాణి ప్రతినిధి)

జహీరాబాద్ స్థానిక అతిథి గృహం ముందు ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అబ్రహం మాదిగ ఎమ్మెస్పీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు , రాయికోటి నరసింహులు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు మాట్లాడుతూ పెన్షన్ దారుల సంక్షేమం పట్ల అధికార పక్షానికి , ప్రతి పక్షానికి అవగింజంత చిత్తశుద్ధి కూడా లేదని అన్నారు.అధికార కాంగ్రెస్ పక్షం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచడం లేదని, ప్రతిపక్షం పెన్షన్ పెంచాలని ప్రభుత్వాన్ని అడుగడం లేదని అన్నారు.ఇలాంటి సందర్భంలో యాభై లక్షల మందిగా ఉన్న వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులు మరియు ఇతర పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టాడని అన్నారు. ఈ పోరాటం ఉదృత రూపం దాల్చకముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగులతో పాటు నిస్సహాయక స్థితిలో ఉన్న పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పాపం తాకుతుందని అన్నారు.దాని ఫలితం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉంటుందని అన్నారు. చేయూత పెన్షన్ పరిధిలో ఉన్న అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ రేపు 28వ తేదీన పట్టణంలో వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల సంగారెడ్డి జిల్లా సన్నాహక సభను నిర్వహిస్తున్నామని, దీనికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ రాబోతున్నారని అన్నారు.కనుక జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని గ్రామాల నుండి పెన్షన్ దారులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,నిర్మల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మొగుడంపల్లి ఇంచార్జ్, రాజు మాదిగ,మున్ని భాయ్,ప్రదీప్ మాదిగ,ప్రశాంత్ మాదిగ లు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా కరాటే పోటీలో సత్తా చాటిన విద్యార్థులు.



ఇబ్రహీంపట్నం జూలై 27 (తెలంగాణ వాణివిలేకరి)

తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరి లో ఆదివారం జరిగిన ఆల్ ఇండియా ఛాంపియన్షిప్ కరాటే పోటీలలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం నుండి కరాటే మాస్టర్ పసునూరి అవినాష్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. కటాస్ స్పారింగ్ విభాగంలో మండల కేంద్రానికి చెందిన కుంట మధుశాలిని గౌడ్ అండర్ 21 ఇయర్స్ విభాగంలో ప్రథమ స్థానం గెలుపొందగా అండర్ 12 ఇయర్స్ విభాగంలో దండిక వికాస్ ద్వితీయ స్థానములో నిలిచారు. కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్రోఫీలను ప్రశంస పత్రాలను ఛాంపియన్షిప్ కరాటే ఆర్గనైజేషన్ నిర్వాహకులు అందజేశారు. కాగా ఆల్ ఇండియా ఛాంపియన్షిప్ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి 1500 ల మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిస్ట్రిక్ట్ ఇన్స్ట్రక్టర్ మాస్టర్ పసునూరి అవినాష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులను గ్రామస్తులు పలువురు అభినందించారు.

## జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం



హైదరాబాద్ / శేరిలింగంపల్లి జూలై 27
(తెలంగాణ వాణి విలేకరి )

ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మియాపూర్ లో గల గ్రేస్ అనాథాశ్రమంలో,మాత పితృ సమానులైన వృద్ధులకు అల్పాహారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ జూలై 4వ ఆదివారాన్ని జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం గా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. అందులో భాగంగానే నేటి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అని అన్నారు. సృష్టిలో తల్లిదండ్రులకి మించిన దైవం లేదు అందుకే అనాదిగా ఈ సృష్టిలో ఈ సమాజంలో తల్లి,దండ్రి, గురువు, దైవం అని అంటారు. ఈ సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని ఈ సృష్టికి ఈ సమాజానికి తెలియజేసేవాడు ప్రమద గణాధిపతి అయిన గణపతి స్వామి. తల్లి తన సంతానాన్ని నవమాసాలు మోసి, కనీ, పెంచి, వారిని ఒక పూట పస్తు ఉండైనా సరే నిస్వార్థంగా, సపర్యలతో పెద్దవాళ్ళను చేస్తుంది.తండ్రి తన సంతాన సర్వతో ముఖాభివృద్ధికి తన చెమటను రుధిరంగా మార్చి, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతాడు. తల్లిదండ్రులు నిస్వార్థపరులు. నేటి యువత స్వార్థ చింతనతో జన్మనిచ్చిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడాల్సినది పోయి, స్వార్థ చింతనతో నిర్లక్ష్యానికి గురిచేసి, అనాధాశ్రమాలపాలు చేస్తున్నారు. ఇది సమాజానికి శుభపరిణామం కాదు. కావున స్వార్థ చింతనను విడనాడి, తల్లిదండ్రులను అక్కున చేర్చుకోవడమే కాదు, కడదాకా వారికి సపర్యలు చేసే బాధ్యత పుత్ర పౌత్రుల మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ, పాలం శ్రీను,మల్లేశ్వర రావు, బాలరాజు, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నార్ ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేద్దాం



జహీరాబాద్/టౌన్: జూలై 28(తెలంగాణ వాణి ప్రతినిధి)

సామాజిక ఉద్యమకారులు, ప్రముఖ వాగ్గేయకారులు, గొప్ప ప్రజాస్వామికవాది ఎన్నార్ జహీరాబాద్ ప్రాంతానికి చేసిన అనేక రకాల సేవలకు గుర్తింపుగా ఆగష్టు 3న నిర్వహించతలపెట్టిన ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని జహీరాబాద్ ప్రాంతంలో గల ఎన్నార్ అభిమానులు నిర్ణయించడం జరిగింది. అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యటానికి జహీరాబాద్ పట్టణంలో గల "ఎన్ కన్వెన్షన్ హాల్ " నందు సన్నాహక సభను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఇట్టి సన్మాన సభకు ప్రముఖ వక్తలు, ప్రముఖ గాయకులు వస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని జహీరాబాద్ ప్రాంతవాసులంతా, అలాగే ఎన్నార్ అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యి విజయవంతం చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బస్వాపూర్ గ్రామంలో ఈత మొక్కలను నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్

కోహెడ:జూలై 28 (తెలంగాణ వాణి విలేకరి)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా ఈత మొక్కలను నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమవతి సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్,ఎక్సైజ్ అటవీ శాఖ అధికారులు ఇతర ముఖ్య నేతలు మంత్రి పొన్నం ప్రభాకర్ బస్వాపూర్ పోరెడ్డిపల్లి నాగ సముద్రాలకి సంబంధించి ఇక్కడ ఈత మొక్కలు నాటడం జరిగింది ఇబ్రహీంపట్నం లో కాటమయ్య కేసులు కిట్స్ ప్రారంభోత్సవం లో ఈసారి ఈత తాటి మొక్కలు నాటాలని ముఖ్యమంత్రి గారికి చెప్పడం జరిగింది.వన మహోత్సవం లో 40 లక్షల ఈత 5 లక్షల తాటి మొక్కలు నాటాలి అని లక్ష్యంగా పెట్టుకున్నాంతెలంగాణ అన్ని గౌడ సంఘాలు ఉపయోగించుకోవాలిఈజీఎస్ కింద గుంత తీసి మొక్క వాళ్ళే ఇస్తారు.పంచాయతీ రాజ్ ఎక్సైజ్ అటవీశాఖ సమన్వయం చేసుకోవాలి టార్గెట్ కంటే ఎక్కువ మొక్కలు నాటాలిరోడ్లకు ఇరువైపులు ఈత మొక్కలు నాటాలిప్రభుత్వ స్థలాల్లో చెక్ డ్యాంలు కాలువల చెరువు కట్టల వద్ద ఈత మొక్కలు నాటాలిఈ ప్లేస్ కి బోర్ ఇస్తాం.వాటిని ఉపయోగించుకోవాలి అధునాతన మండువా ఇక్కడ ఏర్పాటు చేయాలి.మంచి కల్లు వస్తె ఆరోగ్యంగా ఉంటారు.ఇందిరమ్మ ఇళ్లు తులసి జామ నిమ్మ ,మునగ,కరివేపాకు మొక్కలు నాటాలి ప్రతి ఒక్కరు కుటుంబానికి ఒకరు వచ్చి ఆ మొక్కకు పేరు పెట్టుకోవాలి మొక్కలు నాటడం మన జీవితంలో భాగస్వామ్యం కావాలి.

## గొల్లపల్లిలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి..



జగిత్యాల/ గొల్లపల్లి :జులై 27(తెలంగాణ వాణి విలేకరి )

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో భారత 11 వ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా కస్తూర్బా గాంధీ పాఠశాల మరియు మహాత్మ జ్యోతిరావుపూలే బాలికల పాఠశాలలో అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిపారు.ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల లీడ్ ఇండియా ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమాల సమన్వకర్త తాడురి శ్రీనివాస ఆచార్య విద్యార్థినుల ఉద్దేశించి మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఒక పేద కుటుంబం నుంచి వచ్చి కష్టపడి చదువుకొని అంచెలంచెలుగా ఎదిగారు.ఆయన జీవితం అంతా కూడా దేశ సమైక్యత,దేశ అభివృద్ధ కొరకు కష్టార్జితాన్ని అర్పించారు. ఆయన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) లో సేవలందిస్తూ మన దేశానికి క్షిపణులు,అణ్వస్త్రలను అందించి మన దేశాన్ని ప్రపంచ దేశాల ముందు అగ్రస్థానంలో నిలిపారు.ఆయన ఇస్రోలో చేసిన సేవలకు గాను "మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని ముద్దుగా పిలుచుకుంటారు.ఆయన 2002నుండి 2007 వరకు రాష్ట్రపతి గా సేవలందించి "ప్రజల మనిషి" గా పేరు తెచ్చుకున్నారు.ఆయన భారత రాష్ట్రపతిగా పదవి విరమణ చేసిన తర్వాత యువతకు మార్గ నిర్దేశం చేస్తూ,నిజాయితీతో కూడిన సరళమైన జీవన విధానం అవలంబిస్తూ విద్యార్థులు,యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి మరియు మహాత్మ జ్యోతిరావుపూలే బాలికల పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయినులు,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

## పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి



జహీరాబాద్/న్యాల్కల్: జూలై 27(తెలంగాణ వాణి ప్రతినిధి)

న్యాల్కల్ మండలం ఖలీల్ పూర్ గ్రామ పరిధిలో హైదరాబాద్ పట్టణానికి చెందిన మాదాసు శివానంద యొక్క చెరుకు తోట మధ్యలో గల ఖాళీ స్థలంలో లో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు హద్దునూర్ ఎస్సై సుజిత్ మరియు సిబ్బంది కలిసి రైడ్ చేశారు.ఐదుగురు జూదరులు పేకాట ఆడుతుండగా పోలీసు వారు పంచుల సమక్షంలో 52 పేకాట ముక్కలను మరియు రూ 17000 వేల నగదును స్వాధీనం చేసుకున్నామని మరియు వారు వాడుతున్న ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సుజిత్ మాట్లాడుతూ ఎవరైనా మట్కా పేకాట సాంఘిక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై సుజిత్ తెలిపారు.



తెలంగాణ వాణి

సోమవారం 28 జులై 2025

## పాడి కౌశిక్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

మెదక్ జిల్లా జూలై 27: (తెలంగాణ వాణి ప్రతినిధి)



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధిరాములు చారి డిమాండ్ చేశారు ఇప్పటికే పలు యువజన మహిళల అధ్యక్షులు పలు సెక్షన్లో కింద కేసు నమోదు చేశారు అయినా ఇప్పటివరకు క్షమాపణ చెప్పకపోవడం వారి వెనుకున్న బలపైన నాయకులని అన్నారు మరోసారి ఇలా మాట్లాడితే ప్రజా క్షేత్రంలో ఆయనకు శిక్ష తప్పదని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు

## నూతన ఎస్సై కి శాలువతో ఘనంగా సన్మానం



జహీరాబాద్/న్యాల్కల్: జూలై 27(తెలంగాణ వాణి ప్రతినిధి)



జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల కేంద్రా పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుజిత్, మరియు రాయికోడు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చైతన్య కిరణ్, ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన భారత్ రిపోర్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మరియు తెలంగాణ వాణి రిపోర్టర్ నగేష్, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతి భద్రత విషయంలో ప్రజలు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అవాంఛనీయ ఘటనలు చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నిజాయితీ చాటుకున్న కండక్టర్




మెదక్ / టేక్మాల్ జూలై 27 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

విధి నిర్వహణలో టిఎస్ఆర్టిసి బస్ కండక్టర్ ముదిగొండ రవి, నిజాయితీ చాటారు. బస్సులో ప్రయాణించిన ప్రయాణికురాలు పర్స్ మర్చిపోగా. ఆమె వివరాలు తెలుసుకొని అందజేసిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది.సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నారాయణఖేడ్ నుండి లింగంపల్లి వైపు వస్తుండగా శంకరంపేట్ బస్టాండ్ లో బొడుమెట్పల్లి వెళ్లేందుకు ప్రయాణికురాలు బస్సు ఎక్కారు. తన స్టేజ్ రావడంతో పర్సు బస్సులో మర్చిపోయారు. ఈ పర్స్ గమనించిన కండక్టర్ ముదిగొండ రవి దాన్ని తెరిచి చూశారు. అందులో వెండి ఉంగరం, 2050 నగదు ఉండడంతో వివరాల కోసం పర్సులో వెతకగా ప్రయాణికురాలు కొడుకు సర్దార్ ఫోన్ నెంబర్ ఉండడంతో వారికి సమాచారం అందించారు. మళ్లీ రిటర్న్ వెళ్లే ప్రయాణంలో బొడ్మెట్ పల్లి స్టేజ్ వద్ద కు ప్రయాణికురాలు, ఆమె కొడుకు రావడంతో పర్సును అందజేశారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్ ను బాధితులు, ప్రయాణికులు, ఆర్టీసీ అధికారులు అభినందించారు.

## ఏపీజే అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



మెదక్ / టేక్మాల్ / జూలై 27 ( తెలంగాణ వాణి ప్రతినిధి ):

భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని బొడ్మట్ పల్లి చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారు శాస్త్రవేత్తగా వక్తగా నేటి యువతరానికి ఆయన ఎదుగుదల,ఆయన మాటలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని కొనియాడారు. అంతేకాకుండా దేశానికి శాస్త్ర సాంకేతిక రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. మహనీయుడు దేశానికి అనేక మైనటువంటి సేవలు అందించారు. లక్ష్యం పెట్టుకున్న యువశక్తిని ప్రపంచంలో ఏ శక్తి ఆపలేదన్న ఆయన మాటలు ఆయన కన్న కళలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలాలి రాజేశ్వర్ గౌడ్ , కంకర భరత్ భూషణ్, కంకర బీరప్ప, కొటంగారి శంకరయ్య, కునదొడ్డి బాలరాజ్, మంగలి యాదగిరి,కంకర మొగులయ్య ,కంకర చెన్నయ్య ,అబ్దుల్ అబ్బాస్, దానంపల్లి పోచయ్య, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ

### కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ,



దేవరకొండ జులై 27( తెలంగాణ వాణి ప్రతినిధి )

దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండల పరిధిలోని పోలేపల్లి %శ% రోడ్డు ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నూతన రేషన్ కార్డులను నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఎస్టి, ఎస్సీ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ , ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ,నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంత్రి మాట్లాడుతూదేవరకొండ నియోజకవర్గంలో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సంక్షేమానికి తననవంతుగా ఎక్కువ నిధులు అందించి సహకరిస్తానని, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు.దేవరకొండ నియోజకవర్గంలో శాసనసభ్యులు కోరిన విధంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రోడ్ల అభివృద్ధి ,ఎస్సి,ఎస్టి సబ్ ప్లాన్ నిధులు కేటాయించి తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, అలాంటిది తమ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతున్నదని, అంతేకాక ధనవంతులతో సమానంగా సన్న బియ్యంతో భోజనం చేసే విధంగా చర్యలు చేబడుతున్నాం.ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణతో పాటు, 42 శాతం బీసీ రిజర్వేషన్ కు సిఫారసు చేయడం జరిగిందని, ఎక్కడా లేని విధంగా కులగణన చేశామని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న కార్యక్రమాలు పేదలకే చేరాలని తెలిపారు. తన మంత్రిత్వ శాఖల ద్వారా తప్పనిసరిగా దేవరకొండకు ఎక్కువ నిధులను ఇచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి పునరుద్ఘాటించారు. నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే దేవరకొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు కొత్తగా 11736 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని, అంతేకాక రేషన్ కార్డులలో 15837 మందిని సభ్యులుగా చేర్చి వారందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం అని అన్నారు.ప్రతి ప్రభుత్వ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు అవసరమని ,గత పది సంవత్సరాలలో ప్రభుత్వం రేషన్ కార్డులివ్వనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసాని ఇచ్చిందని, రుణమాఫీలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం లో 360 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యమిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇతర నియోజకవర్గాలతో సమానంగా దేవరకొండను అభివృద్ధి చేస్తానని తెలిపారు.దేవరకొండ నియోజకవర్గానికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్లో ఎక్కువ నిధులు కేటాయించాలని, రహదారులు లేని తండాలకు రహదారులకు నిధులు మంజూరు చేయాలని ,మైదాన ప్రాంతంలో ఐటిడిఏ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి కి విజ్ఞప్తి చేశారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1800 కోట్ల రూపాయలతో డిండి ప్రాజెక్టును చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, దేవరకొండ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని, భూ భారతి, బిసి కులగనన, చేపట్టామని, దేవరకొండ లాంటి వెనుకబడిన ప్రాంతం అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని, అయితే చనిపోయిన వారి పేర్లను రేషన్ కార్డులో నుండి తొలగించే విధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చెప్పాలని కోరారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో చౌకధర దుకాణా డీలర్లు పారదర్శకంగా ఉండాలని ,ఈ విషయంలో ఎలాంటి ఆరోపణలున్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు కోరారు. అన్ని ప్రభుత్వ పథకాలు లబ్దిపొందేందుకు ,ముఖ్యంగా హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు తప్పనిసరి అని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 62155 కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, అంతేకాక 80201 మందిని రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులుగా చేర్చడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, అటవీ భూముల సర్వే తదితరాల వల్ల భూ సమస్యలు తీరే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,లబ్ధిదారులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు వడ్డీలేని రుణాలు చెక్కులు పంపిణీ

**-మంత్రి పొన్నం ప్రభాకర్ -**




కోహెడ:జులై 28(తెలంగాణ వాణి విలేకరి)

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో రైతువేదిక వద్ద నూతన రేషన్ కార్డులు,కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కాటమయ్య రక్ష ణ కవచాలు,మహిళలకు వడ్డీలేని రుణాలు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమవతి,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్ ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కోహెడ మండలంలో 39 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం స్టీల్ బ్యాంక్ అందరూ వాడాలి.ప్లాస్టిక్ లో వేడి అన్నం తినడం వల్ల విషం తిన్నట్టే క్యాన్సర్ గర్భసంచి డయాలసిస్ ఇతర వ్యాధులు వస్తున్నాయి గతంలో దొడ్డు బియ్యం వచ్చేవి.ఇప్పుడు ప్రజా పాలన ప్రభుత్వం లో సన్న బియ్యం ఇస్తున్నాం గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు రాలేదు.మేము రాగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాంఈ జిల్లాలో 26 వేల రేషన్ కార్డులు రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న అందరికీ ఇస్తున్నాం ఈ మండలంలో 1117 కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాముకొత్తగా 1996 మంది రేషన్ కార్డులో పేర్లు యాడ్ అయ్యాయి.ఈ మండలంలో 506 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాంగత 10 సంవత్సరాల్లో ఈ మండలంలో ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదు 506 ఇళ్లలో 432 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి.ఇంకా 72 మంది ముగ్గులు పోసి ఇళ్లు స్టార్ట్ చేయలేదు.శ్రవణం వచ్చింది.మీరు ఇళ్లు స్టార్ట్ చేయాలి బేస్మెంట్ కాగానే లక్ష రూపాయల అకౌంట్ లో పడతాయి.మహిళా సంఘాల నుండి లక్ష రూపాయలు రుణం ఇస్తారు ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితంగా ఇస్తున్నాం.దానిని ఎవరు అడ్డుకోరు.మొరం కావాలన్న అధికారులకు చెప్పి పోసుకోండి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం మహిళల 200 కోట్ల ఉచిత టికెట్ల తో 6800 కోట్ల విలువైన ప్రయాణాన్ని చేశారు మహిళలకు బస్సులు ఇస్తున్నాం.సోలార్ ఇస్తున్నాం పెట్రోల్ బంకులు ఇస్తున్నాం41 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ 41 లక్షల 4 వేల 756 రూపాయల చెక్కులను అందించాం 200 మందికి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నాం.ఈ మండలానికి మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు కోటి 15 లక్షలు వచ్చాయిఏ గ్రామంలో అయినా ప్రైవేట్ స్కూల్ బస్సు రాకుండా వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలి.ఆ స్కూల్ కి ప్రైవేట్ కి మించి అభివృద్ధి చేస్తాం ఆ ఊరు కి 5 మంచి పనులు చేస్తా ఈ మండలంలో 200 కోట్ల రూపాయలు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వచ్చిందికూరెళ్ళ రోడ్డుకు శంకుస్థాపన చేసుకున్నాం బస్వాపూర్ రోడ్డు పూర్తి చేశాం.ఈ మండలానికి స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం.గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచాం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి కృషి చేస్తున్నాం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం గత ప్రభుత్వం గల్లా ఖాళీ చేసింది.అయిన అన్ని కార్యక్రమాలు కొనసాగుతున్నాయిమా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి..మీకు అండగా ఉంటాం.

## వరద ఉధృతం ఉన్న దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలన్న అదనపు కలెక్టర్



మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం జూలై 27 :(తెలంగాణ వాణి ప్రతినిధి)

ఆదివారం రోజున హవేలీ ఘనపూర్ మండలం దూప్ సింగ్ తండా భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగి పొర్లుతుంది..రెవిన్యూ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు వరద ఉధృతి ఉన్న దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలు వరదల వలన ప్రజలు చెరువులు దగ్గరకు వెళ్ళరాదని వరద పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే నివేదించాలని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చూడాలన్నారు.ప్రస్తుతం దూప్ సింగ్ తండాకు

## -టీచర్లపై బోధనేతర బాధ్యతలు



### పనికిరాని కారర్యక్రమాలతో నెత్తిన భారం

### యూటిఎఫ్ ఆధ్వర్యంలో టీచర్ల నిరసన

చిత్తూరు,తెలంగాణవాణి

రెండు నెలలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న క్యాడర్ స్ట్రెంత్ సమస్య వెంటనే పరిష్కరించి జీతాలు చెల్లించాలని చిత్తూరు డీఈఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నిరసన తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయులు బోధనకంటే బోధనేతర పనులకే ఎక్కువ సమయం కేటాయించవలసి వస్తున్నదన్నారు. ముఖ్యంగా యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, శిక్షణా తరగతులు పేరుతో అనేక కార్యక్రమాలు ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసాయని తెలిపారు. ఇవి కాకుండా ప్రతీరోజూ ఏదో ఒక సమాచారం విద్యాశాఖ అత్యవసరమంటూ యాప్లలో అప్లోడ్ చేయమంటున్నదని తెలిపారు. విద్యా కిట్లు పంపిణీ అప్లోడ్ చేయాలంటూ చేసిన ఒత్తిడి, ఇవికాక ఉపాధ్యాయులకు ఏ మాత్రం సంబంధంలేని 'పి 4' వంటి విషయాలు కూడా ఉపాధ్యాయులపై మోపుతున్నారని పేర్కొన్నారు. యాప్ల భారం తగ్గిస్తామని చెబుతూనే ఒకే యాప్లో అనేక సమాచారాలు పెట్టమంటున్నారన్నారు. క్రిందిస్థాయి అధికారుల ఒత్తిడి తట్టుకోలేకున్నారని పేర్కొన్నారు.బదిలీలు గడచి నెలరోజులు గడవినా ఇప్పటికీ వేలాదిమంది ఉపాధ్యాయులు రిలీవింగ్కు నోచుకోలేదని అన్నారు. వేలాది పాఠశాలలు సింగిల్ టీ-చర్ స్కూల్సుగానే పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పేరుకు 5గురు టీచర్లు ఇచ్చినా పలు పాఠశాలల్లో ఇద్దరే పనిచేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులపై బోధనా భారం ఎక్కువగా ఉందని, మరోవైపు ఉపాధ్యాయులు సెలవులు వినియోగించుకునే స్వేచ్ఛ లేకుండా ఆంక్షలు విధిస్తున్నారని ఆగ్రహించారు. ఆప్షనల్ సెలవులు, లోకల్ సెలవులు వినియోగించుకోవడంపై ఉన్నత అధికారుల ఆంక్షలు ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రతీ పని అర్జంటుగా గంటల్లో పూర్తి చేయాలనే అధికారులు, దాదాపు 25 వేలమంది ఉపాధ్యా యులు 2 నెలలుగా జీతాలు లేకున్నా పట్టించుకోవడంపై ఉపాధ్యాయుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. బదిలీలు గడచి 45 రోజులు కావస్తున్నా బదిలీ ఉత్తర్వులలో చేసిన మార్పులపై ఇంతవరకు ఆర్థికశాఖ అనుమతి పొందకపోవడం, కేడర్ స్ట్రెం÷-రత్, పొజిషన్ ఐడిల సమస్య పరిష్కారం కాకపోవడం, ఉపాధ్యాయుల పట్ల విద్యాశాఖ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని భావన సర్వత్ర నెలకొని ఉందన్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయాల ఎదుట నిరసన చేపట్టమని తెలిపారు. కాబట్టి తమ ఆందోళన గమనించి బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, ఉపాధ్యాయులకు 2 నెలలుగా చెల్లించవలసిన జీతాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు ఎం. సోమశేఖర్ నాయుడు, ఎన్. మణిగండన్ తదితరులు పాల్గొన్నారు.

--------

## బిసి రిజర్వేషన్లపై ఎక్కడైనా చర్చకు సిద్ధమే

### కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం

### మంత్రివర్గంలో బిసిలకు పెద్దపీట వేయాలి

### బిజెపి మెదక్ ఎంపి రఘునందన్ రావు డిమాండ్



హైదరాబాద్,తెలంగాణవాణి

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ఆయన బహిరంగ సవాల్ విసిరారు. గత మూడు రోజులుగా ఎక్కడ చూసినా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని రఘునందన్ రావు ధ్వజమెత్తారు.నాలుగున్నర దశాబ్దాలలో బీజేపీ బీసీలకు ఏం చేసిందో నేను చెబుతా. మరి బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో పీసీసీ చీఫ్, విప్ ఆది శ్రీనివాస్ చెబుతారా అని రఘునందన్ రావు సవాల్ విసిరారు. తాను గణాంకాలతో చర్చకు వస్తానని, ఎక్కడ రమ్మంటే అక్కడ వస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గం మళ్ళీ ఏర్పాటు చేయాలని, బిసిలకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉంటే ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వడం కరెక్టేనా ఆది సీనన్నా అని ప్రశ్నించారు.

దేశానికి స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ 250 మందిని ముఖ్యమంత్రులను చేస్తే అందులో 43 మంది మాత్రమే ఓబీసీలు ఉన్నారని తెలిపారు. అదే బీజేపీ 68 మంది ముఖ్యమంత్రులను చేస్తే అందులో 21 మంది ఓబీసీలు ఉన్నారని పేర్కొన్నారు. అంటే, బీజేపీ 31 శాతం ఓబీసీలను సీఎంలుగా చేసింది, కాంగ్రెస్ పార్టీ 17 శాతం మందిని మాత్రమే సీఎం చేసిందని వివరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా లక్ష్మణ్ ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్గా ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీకి బండి సంజయ్ ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్గా ఉన్నారని పేర్కొన్నారు.

ఎన్డీఏ కూటమిలో 20 మంది ముఖ్యమంత్రులు ఉంటే ఐదుగురు ఓబీసీలు, ముగ్గురు ఎస్టీలు, ఇద్దరు మైనార్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్నారని తెలిపారు. మన్మోహన్ సింగ్ క్యాబినెట్లో కేవలం ఇద్దరు ఓబీసీలు మంత్రులుగా ఉంటే, మోడీ క్యాబినెట్లో 21 మంది ఓబీసీలు మంత్రులుగా ఉన్నారని గణాంకాలు చెప్పారు.

దేశానికి రాష్ట్రపతిగా దళితులను, గిరిజనులను చేసిన ఘనత బీజేపీదని రఘునందన్ రావు అన్నారు. తెలంగాణకు రెండు కేంద్ర మంత్రి పదవులు ఇస్తే, అందులో ఒక బీసీకి మంత్రి పదవి ఇచ్చామని గుర్తుచేశారు. ఇకపోతే కేటీఆర్, ఎంపీ సీఎం రమేష్ ఎపిసోడ్ పై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హెచ్సీయూ భూముల విషయంలో కేటీఆర్ బీజేపీ ఎంపీలపై బట్ట కాల్చి మీద వేశాడని మండిపడ్డారు. హెచ్సీయూ విషయంలో కేటీఆర్ మొదట కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తనపై ఆరోపణలు చేశారని రఘునందన్ రావు గుర్తుచేశారు.

--------------

# రైతు సమస్యలపై కూటమి నిర్లక్ష్యం

### పొగాకు పంటలకు పడిపోయిన ధరలు

### ఎరువుల సరఫరాలో పూర్తి నిర్లక్ష్యం

### రైతు సంఘం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి



కర్నూలు, తెలంగాణవాణి

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కార్మిక కర్షక భవన్లో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత రెండు సంవత్సరాల నుండి పొగాకు పంటను విస్తారంగా సాగు చేస్తున్నారు. గత సంవత్సరం బాగా రేటు-పలకడంతో రైతులు పొగాకు పంట వైపు మల్లారని చెప్పారు. అయితే ఈ సంవత్సరం అత్యధికంగా రైతులు పొగాకు పంట సాగు చేయడం వలన కంపెనీ వారు రేటు- పూర్తిగా దిగ్గోచారని ఇది చాలా అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 18 వేల రూపాయలు గతంలో రేటు- ఉండగా ఈ సంవత్సరం 15000 ఇస్తామని అది కూడా ఇవ్వకుండా 5000, 4000 ,6000 మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు చాలామంది రైతుల దగ్గర పూర్తిగా కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వం పై విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మాటల్లో స్వర్గం చూపిస్తున్నారు తప్ప ఆచరణలో రైతులకు మేలు చేసింది లేదని ఆయన ధ్వజమెత్తారు. కర్నూలు జిల్లాలో ప్రధానంగా మూడు మండలాల్లో పంట విస్తారంగా వేశారు. అక్కడక్కడ కొన్ని మండలాల్లో వందల ఎకరాల్లో సాగు చేయడం జరిగినది .కంపెనీ వారు ప్రచారం చేయడం వల్ల పంట విస్తారంగా వేశారని వేసిన పంటను పూర్తిగా కొనుగోలు చేయక పోవడం దుర్మార్గమని ఇప్పటి-కై-నా మిగిలి ఉన్న పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు-చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలు లేక ధరలు లేక ఎరువులు పురుగుల మందులు అందక ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని ప్రభుత్వం పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. యూరియా రైతులకు అవసరమైనంత అందించడంలో విఫలమైందని రైతులకు అవసరమైనటు-వంటి డి ఏ పి, యూరియా అందజేయాలని, అవసరంలేని ఎరువులు అంట కట్టకూడదని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యపై సంఘటితమై రైతు వ్యతిరేక విధానాలపైన పోరాడాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో పండిన పొగాకుపంటను పూర్తిగా కొనుగోలు చేయాలని ఇప్పటికే అనేక రూపాలలో ఆందోళన చేసినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు-వ్యవహరిస్తుందని, కంపెనీలకు వత్తాసు పలుకుతుందని, ప్రైవేటు- వ్యక్తులను పంపించి 1000 2000 ఇవ్వాలని డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. ఈ సమస్యపై పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డికి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. విజ్ఞాపన పత్రం అందుకున్న పాణ్యం ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కానీ హామీ హామీగానే మిగిలిపోయింది తప్ప ఇంతవరకు పొగాకు రైతుల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఇదే సమస్యపై కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి విజ్ఞాపన పత్రం ఇవ్వాలని వెళ్లగా రైతుల పట్ల, రైతు సంఘం నాయకుల పట్ల చాలా దురుసుగా, అనుచితంగా ప్రవర్తించారని ఎక్కువసేపు నిలబడితే మక్కిలు ఇరుగుతాయని అని అనడం ఒక ప్రజాప్రతినిధిగా తగునా అని అన్నారు.రైతు సంఘం కార్యకర్తలపై ఎమ్మెల్యే అనుచరులు చెయ్యి చేసుకోవడానికి పోగా అక్కడున్న పోలీసులు నివారించడంతో సద్దుమణిగిందని ఆయన అన్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పొగాకు పంటను కర్నూలు కల్లూరు, ఓర్వకల్లు, వెల్దుర్తి, ఎమ్మిగనూరు మండలాల్లో పంటను సాగు చేశారని మంచి పంట వచ్చినప్పటికి అమ్ముడు పోక పోవడం వల్ల ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి అనేక రకాలుగా ఇప్పటికే ఆందోళనలు చేయడం జరిగింది. అయినా సమస్య పరిష్కారం కాలేదు రైతుల దగ్గరనే పొగాకు మిగిలి ఉన్నది రైతుల దగ్గర ఉన్న పొగాకును కొనుగోలు కేంద్రం ఏర్పాటు- చేసి పూర్తిగా కొనుగోలు చేయాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా కలెక్టర్ దృష్టికి మరొకసారి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపునిస్తున్నది. కార్యక్రమంలో పొగాకు రైతులందరూ పాల్గొనాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

----

# రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

### వారు గడ్డి తింటున్నారా..అన్నం తింటున్నారా

### మా ప్ధత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం

### బిఆర్ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,తెలంగాణవాణి

తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ-ఆర్లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ-ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తీతో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తీతో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించాలి

### నూతన మార్కెట్ కమిటీకి ఎమ్మెల్యే గిడ్డి సూచన

కోనసీమ,తెలంగాణవాణి

నూతన ఒరవడితో రైతులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గం తగిన గుర్తింపు తీసుకురావాలని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ కోరారు. నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ- కార్యాలయంలో శనివారం ఎఎంసి ఛైర్మన్ పెనుమాల లక్ష్మి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ డైరెక్టర్లు అంతా రైతుల దీర్ఘకాల సమస్యలు గుర్తించి ప్రణాలికలు సిద్ధం చేసుకోని వాటి పరిష్కారానికి కృషి చేసి మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యదర్శి జి. ప్రదీప్ మే, జూన్ నెలల ఆదాయ వ్యయాలు వివరించారు. ఛైర్మన్ లక్ష్మి మాట్లాడుతూ అధికారులు, డైరెక్టర్లు, రైతులు సలహాలు, సూచనలతో మెరుగైన సేవలందిస్తామన్నారు. మార్కెట్ కమిటీ- ప్రధాన కార్యాలయం ఉత్తరం వైపు ప్రహరీ నిర్మాణం, సిసి రోడ్లను ఆనుకుని ఉన్న స్థలం గ్రావెల్ ఫిల్లింగ్ చేయుట, సైకిల్ షెడ్ నిర్మాణం, విద్యుత్ స్తంభాలు మరమ్మతులు చేసి మార్కెట్ యార్డ్ చుట్టూ విద్యుత్ లైట్లు- ఏర్పాటు- చేయుటకు సమావేశం తీర్మానించడమైయినది. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ గుడాల వెంకటరమణ, డైరెక్టర్లు బండారు శ్రీను, బొక్కా లలితా దేవి, కందిబోటి సత్య ఈశ్వరి, కుంపట్ల మల్లికార్జునరావు, లంకె వెంకటలక్ష్మి, లూటు-కుర్తి సత్యనారాయణ, నిమ్మకాయల వెంకటలక్ష్మి, నూకల విశ్వేశ్వరరావు, పెంట ఏసు కుమారి, పినిశెట్టి రామచంద్రశేఖర్, చిట్టాల రామ జోగేశ్వరరావు, పితాని వెంకటేశ్వరరావు, నగరం సర్పంచ్ జాలెం రమణకుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లాండ్ 669 ఆలౌట్..

## భారత్‌పై 311 రన్స్ ఆధిక్యం!



ఇంగ్లండ్ వర్సెస్ భారత్ మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో ఇంగ్లండ్ జట్టు భారీ స్కోరుతో చెలరేగింది. తొలి ఇన్నింగ్స్‌లో కంగారు జట్టు 669 పరుగులకు ఆలౌటైంది. నాలుగో రోజు శనివారం ఆటను 544/7తో ప్రారంభించిన ఇంగ్లాండ్... మిగతా మూడు వికెట్లతో మరో 125 పరుగులు జత చేసి ఆఖరికి 311 పరుగుల ఆధిక్యం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరులో 77 పరుగులతో క్రీజులో ఉన్న కెప్టెన్ బెన్ స్టోక్స్ తన అద్భుత ఆటతీరుతో శతకం పూర్తి చేసి, 141 పరుగులు (198 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లు) సాధించాడు. బ్రైడన్ కార్స్ 47 పరుగులతో (54 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), లియామ్ డాసన్ 26 పరుగులతో తోడిచ్చారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ హైలైట్స్‌గా - జో రూట్ 150 పరుగులు (248 బంతుల్లో 14 ఫోర్లు) చేస్తూ మెరిశాడు. ఓపెనర్లు జాక్ క్రాలీ 84 (113 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్), బెన్ డకెట్ 94 (100 బంతుల్లో 13 ఫోర్లు) పరుగులు చేశారు. వన్‌డౌన్ ప్లేయర్ ఓలీ పోప్ 71 (128 బంతుల్లో 7 ఫోర్లు) కూడా కీలకంగా నిలిచాడు. భారత బౌలింగ్ విభాగంలో రవీంద్ర జడేజా నాలుగు వికెట్లు తీసినప్పటికీ, భారీ స్కోర్‌ను అడ్డుకోవలేకపోయాడు. బుమ్రా, వాషింగ్టన్ సుందర్ చెరో రెండు వికెట్లు, అనంతు కాంబోజ్, మహ్మద్ సిరాజ్ చెరో వికెట్ తీశారు. ఇంతలో బెన్ స్టోక్స్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఒకే టెస్టులో ఐదు వికెట్లు (5/72) పడగొట్టి, సెంచరీ (141) చేసిన ఐదో ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. టెస్టు క్రికెట్‌లో 42 ఏళ్ల తర్వాత ఈ ఫీట్ సాధించడంతో, అతని ఘనత మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. గతంలో ఈ ఘనతను డెన్నిస్ అట్కిన్సన్ (1955), గ్యారీ సోబర్స్ (1966), ముస్తాక్ మహమ్మద్ (1977), ఇమ్రాన్ ఖాన్ (1983) మాత్రమే నమోదు చేశారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. సిరాజ్, బమ్రా, అన్షుల్ కంబోజ్ తలో వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ ఆధిక్యం ఇప్పటికే 186 పరుగులు చేరింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయవకాశాలు సన్నగిల్లాయి. డ్రా చేసుకోవడం మినహా భారత జట్టు ముందు మరో ఆప్షన్ లేదు. 225/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్‌కు ఓవర్‌నైట్ బ్యాటర్లు ఓలీ పోప్, జోరూట్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. అద్భుతంగా బ్యాటింగ్ చేసిన ఈ జోడీ.. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. ఈ క్రమంలో ఓలీ పోప్ 93 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. జోరూట్ 99 బంతుల్లో అర్ధశతకాన్ని సాధించాడు. ఈ జోడీని విడదీసేందుకు శుభ్‌మన్ గిల్ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. దాంతో ఇంగ్లండ్ 332/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలో వాషింగ్టన్ సుందర్‌కు బంతిని అందించిన శుభ్‌మన్ గిల్..ఆశించిన ఫలితాన్ని అందించాడు. ఓలీ పోప్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చిన సుందర్.. నాలుగో వికెట్‌కు నమోదైన 144 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. ఆ వెంటనే డేంజరస్ హ్యారీ బ్రూక్(3)ను స్టంపౌట్ చేశాడు. అప్పటికే 80 ఓవర్లు పూర్తవ్వడంతో భారత్ కొత్త బంతిని తీసుకుంది. బెన్ స్టోక్స్‌తో జత కలిసిన జోరూట్.. తన జోరును కొనసాగించాడు. తనదైన శైలిలో బ్యాటింగ్ చేస్తూ పరుగుల మోత మోగించాడు. అన్షూల్ కంబోజ్ వేసిన 96వ ఓవర్ తొలి బంతిని బౌండరీకి తరలించిన జో రూట్ 178 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు స్టోక్స్ కూడా అతనికి అండగా నిలవడంతో ఇంగ్లండ్ 433/4 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఇంగ్లండ్ తన దూకుడు కొనసాగించింది. స్టోక్స్ 97 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనికి క్రాంప్స్ రావడంతో 66 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వెనుదిరిగాడు. క్రీజులోకి జెమీ స్మిత్ రాగా.. జోరూట్ 246 బంతుల్లో 150 పరుగుల మార్క్ అందుకున్నాడు. జోరూట్‌ను జడేజా స్టంపౌట్‌గా పెవిలియన్ చేర్చగా.. స్మిత్‌ను బుమ్రా కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. దాంతో స్టోక్స్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగాడు. క్రిస్ వోక్స్‌ను సిరాజ్ ఔట్ చేయగా.. లియామ్ డాసన్‌తో కలిసి స్టోక్స్ ఆచితూచి ఆడాడు. మరో వికెట్ పడకుండా మూడో రోజు ఆటను ముగించాడు.

# 37 బంతుల్లో సెంచరీ..

## టిమ్ డేవిడ్ సునామీ

ఆస్ట్రేలియా, విండీస్ మధ్య జరుగుతున్న %u%20 సిరీస్‌లో మూడో మ్యాచ్‌లో అద్భుతవిజయం సాధించింది ఆసీస్. టిమ డేవిడ్ రికార్డుస్థాయిలో కొట్టిన సెంచరీ ఇన్నింగ్స్‌కే హైలైట్. 37 బంతుల్లోనే సెంచరీ చేసిన సెయింట్ కిట్స్‌లో మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో విజయాన్ని అందించాడు. కేవలం 37 బంతుల్లోనే 11 సిక్సర్లు బాది తన తొలి టీ20 సెంచరీని నమోదు చేశాడు డేవిడ్. వెస్టిండీస్ 4 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసినప్పటికీ ఆస్ట్రేలియా ఇంకా 23 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3-0 ఆధిక్యాన్ని సంపాదించింది. పవర్‌ప్లేలో మూడు వికెట్లు కోల్పోయిన తర్వాత ఒత్తిడిలో ఉన్న ఆసిస్‌కు టిమ్ డేవిండ్ అండగా నిలబడ్డాడు. 5వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి సునామీ సృష్టించ్చా. డేవిడ్ -ఓవెన్

(16 బంతుల్లో 36 పరుగులు) ఐదో వికెట్‌కు 128 పరుగులు జోడించి 17వ ఓవర్‌లోనే లక్ష్యాన్ని చేరుకుంది. డేవిడ్ సెంచరీ విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ తొలి %u%20 అంతర్జాతీయ సెంచరీని కమ్మేసింది. క్రిస్ గేల్ తర్వాత మూడు ఫార్మాట్లలో సెంచరీ చేసిన రెండో ఆటగాడు అయ్యాడు. జోష్ ఇంగ్లిస్ (43 బంతులు) ఆస్ట్రేలియా తరపున గతంలో చేసిన వేగవంతమైన %u%20 సెంచరీని ఆరు బంతుల తేడాతో బద్దలు కొట్టాడు డేవిడ్. రొమారియో షెపర్డ్ (2-39) బౌలింగ్‌లో బంతిని ఫైన్ లెగ్ వద్ద ఫ్లిక్‌చేసి తొలి సెంచరీ చేశాడు. డేవిడ్ స్పిన్నర్ గుడాకేష్ మోతీ వేసిన ఓ ఓవర్‌లో 28 పరుగులు రాబట్టాడు. అందులో నాలుగు సిక్స్‌లు కొట్టాడు. అక్కడి నుంచి పూనకం వచ్చినట్టు ఆడాడు. అకేల్ జెరోమ్ హొసేన్‌ను మిడ్‌వికెట్‌పై కొట్టిన భారీ సిక్స్ ఇన్నింగ్స్‌కే హైలైట్. ముందు బ్యాటింగ్ చేసిన విండీస్ జట్టు కెప్టెన్ హోప్ కూడా ఈ మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. కానీ డేవిడ్ సెంచరీతో అది పక్కకుపోయింది. 57 బంతుల్లో 102 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీలు చేసిన ఐదుగురు బ్యాట్స్‌మెన్‌లను ఆస్ట్రేలియా కలిగి ఉంది - షేన్ వాట్సన్, గ్లెన్ మాక్స్‌వెల్, డేవిడ్ వార్నర్, జోష్ ఇంగ్లిస్, బెత్ మూనీ ఈ ఘనత సాధించారు. ఈ సిరీస్‌లో హోప్, బ్రాండన్ కింగ్ వరుసగా రెండో అర్థ సెంచరీలు నమోదు చేశారు. విండీస్ కెప్టెన్ 26 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. తర్వాత దాన్ని సెంచరగా మలుచుకున్నాడు. పది ఓవర్లకు వికెట్లు ఏమీ నష్టపోకుండా 106 పరుగులు చేసింది. మిచ్ ఓవెన్ (1-23) 125 పరుగుల వద్ద ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని విడదీశాడు. సెంచరీ దిశగా దూసుకెళ్తున్న కింగ్ ఏడో సిక్స్ కొట్టడానికి ప్రయత్నించి అబాట్ చిక్కాడు. మరోవైపు హోప్ మాత్రం ధాటిగా ఆడాడు. ఆడమ్ జంపా వేసిన ఓవర్‌లో రెండు సిక్సర్లు బాది 19 పరుగులు రాబట్టాడు. 19వ ఓవర్‌లో బెన్ ద్వార్షుయిస్ బౌలింగ్‌లో హోప్ సింగిల్ తీసి తొలి %u%20 అంతర్జాతీయ సెంచరీని పూర్తి చేశాడు. కానీ నాథన్ ఎల్లిస్ (1-37) తన చివరి రెండు ఓవర్లలో 16 పరుగులు మాత్రమే ఇచ్చాడు. అంతే కాకుండా రోవ్‌మన్ పావెల్ వికెట్‌ను కూడా తీసుకున్నాడు. దీంతో వెస్టిండీస్‌ను ఆస్ట్రేలియా ఆఖరి ఓవర్లలలో కట్టడి చేయగిగలిగింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టులో మాక్స్వెల్ వరుసగా రెండో మ్యాచ్ కు ఓపెనర్ గా వచ్చాడు. తొలి ఓవర్‌లోనే అరంగేట్ర ఆటగాడు జెడియా బ్లేడ్స్ వేసిన బౌలింగ్‌లో 16 పరుగులు రాబట్టారు. మొదట్లో బాగానే ఆడిన తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లయతప్పింది. దీంతో వారు పీకల్లోతు కష్టాల్లో పడ్డారు. అప్పుడు ఐదో బ్యాట్స్‌మెన్‌గా బరిలోకి దిగాడు డేవిడ్. మొదట్లో నెమ్మదిగా ఆడుతూ గేర్ మార్చాడు. మొదటి ఫిఫ్టీని కేవలం 16 బంతుల్లో చేసిన డేవిడ్, తర్వాత మరో 20 బంతుల్లో మిగతా 50 కొట్టేసి ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డులు బ్రేక్ చేశాడు.



SPORT

# జో రూట్ సరికొత్త చరిత్ర

జో రూట్ శుక్రవారం నాల్గో టెస్ట్ మూడవ రోజున, భారత్‌పై 150 పరుగులు సాధించాడు. దీంతో కొత్త చరిత్ర సృష్టించాడు. రూట్ ఈ సమయంలో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. అతను ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. అదే సమయంలో, అతను భారతదేశానికి వ్యతిరేకంగా అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా కూడా నిలిచాడు. రూట్ ఇంకా టెస్ట్ క్రికెట్‌లో మరిన్ని రికార్డులను బద్దలు కొడతాడు. కానీ భారత దిగ్గజం విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లో ఒక రికార్డును కలిగి ఉన్నాడు, రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేడు. రూట్ టెస్ట్ క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్‌గా కోహ్లీ కంటే చాలా ముందుకు వెళ్ళాడు. కానీ అతను కెప్టెన్సీలో కోహ్లీ కంటే చాలా వెనుకబడి ఉన్నాడు. కెప్టెన్‌గా కోహ్లీ రూట్ కంటే ఎక్కువ మ్యాచ్‌లు గెలిచాడు. అదే సమయంలో, కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ, రూట్ కంటే ముందున్నాడు. రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేని ఒకే ఒక్క రికార్డు ఇదే. ఎందుకంటే రూట్ ఇప్పుడు ఇంగ్లాండ్ కెప్టెన్సీని వదిలేశాడు. అదే సమయంలో కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. కోహ్లీ 68 టెస్ట్ మ్యాచ్‌లలో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు, ఇందులో టీమ్ ఇండియా 40 సార్లు విజయం సాధించింది. కేవలం 17 మ్యాచ్‌లలో మాత్రమే అతను ఓడిపోయాడు, అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఈ సమయంలో కోహ్లీ విజయ శాతం దాదాపు 59గా ఉంది. కెప్టెన్‌గా కోహ్లీ బ్యాటింగ్‌లో కూడా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. కోహ్లీ కెప్టెన్‌గా టెస్ట్ మ్యాచ్‌లలో దాదాపు 55 సగటుతో 5864 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 20 సెంచరీలు , 7 డబుల్ సెంచరీలు సాధించాడు. రూట్ 64 మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ సమయంలో అతను కెప్టెన్‌గా 27 మ్యాచ్‌లు గెలిచాడు. అతను 26 మ్యాచ్‌లలో ఓడిపోయాడు. అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. రూట్ కెప్టెన్‌గా దాదాపు 43 శాతం విజయాలను సాధించాడు. కెప్టెన్‌గా రూట్ దాదాపు 47 సగటుతో 5295 పరుగులు చేశాడు. అతను 26 అర్థ సెంచరీలు, 14 సెంచరీలు సాధించాడు. రూట్ కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ కంటే వెనుకబడి ఉన్నాడు. మాజీ కెప్టెన్ జో రూట్ మాస్టర్ క్లాస్ మూడో రోజు హైలైట్, అతను అవుట్ అయ్యే ముందు అద్భుతమైన 150 పరుగులు చేశాడు. రూట్ ఇన్నింగ్స్ ఇంగ్లాండ్‌ను భారత స్కోరును దాటడానికి దోహదపడ్డాయి, అంతేకాకుండా అతను అనేక దీర్ఘకాల రికార్డులను కూడా బద్దలు కొట్టాడు. అతను 12,000 టెస్ట్ పరుగులు సాధించిన అత్యంత వేగవంతమైన ఇంగ్లీష్ బ్యాట్స్‌మన్ అయ్యాడు, టెస్ట్‌లలో అత్యధికంగా 150o స్కోర్‌లకు అలిస్టర్ కుక్ రికార్డును కూడా అధిగమించాడు. ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరుగుతున్న %×చీణ ఖం జుచీ+% 4వ టెస్ట్ మ్యాచ్‌లో 3వ రోజు ఇంగ్లాండ్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది., ఎందుకంటే భారతదేశం తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆధిక్యంలో ఉండగా, ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 544/7 పరుగులు చేసింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ 77 పరుగులతో అజేయంగా, లియామ్ డాసన్ 21 పరుగులతో అజేయంగా ఉన్నారు. 4వ రోజు ఆట ముగిసే సమయానికి ఆతిథ్య జట్టు 186 పరుగుల ఆధిక్యంలో ఉంది. 2021 తర్వాత తొలిసారిగా, భారతదేశం ఒక టెస్ట్ ఇన్నింగ్స్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేయడానికి అనుమతించింది. భారత పేస్ విభాగం ప్రభావాన్ని చూపడంలో విఫలమైంది. జస్ప్రీత్ బుమ్రా ఒక్క వికెట్ మాత్రమే తీయగలిగాడు, అరంగేట్రం చేసిన అన్షుల్ ఒక వికెట్ మాత్రమే పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్ అలసిపోయినట్లు కనిపించి ఒక వికెట్‌తో తన వంతు పాత్ర పోషించాడు. రవీంద్ర జడేజా , వాషింగ్టన్ సుందర్ స్పిన్ ద్వయం చెరో రెండు వికెట్లు పడగొట్టింది.

............

# ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్ వచ్చేసింది

సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం

ఆసియాలోని క్రికెట్ టీమ్స్ ప్రతిష్టాత్మకంగా తీసుకునే ఆసియా కప్ 2025 తేదీలు ఎట్టకేలకు ఖరారయ్యాయి. ఈ టోర్నీని సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభించేందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 28తో ముగించేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా ఈ టోర్నమెంట్ జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. దుబాయ్, అబుదాబి నగరాల్లో ఆటగాళ్లకు ఆతిథ్యం ఇవ్వనున్నారు. అయితే ఈ సారి ఆసియా కప్ నిర్వహణ బాధ్యత భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)దే అయినప్పటికీ తటస్థ వేదికల్లో నిర్వహించేందుకు బీసీసీఐ అంగీకారం తెలిపింది. పాకిస్థాన్ దేశంలో రాజకీయంగా, వీసాల పరంగా కొన్ని ఆంక్షలున్న నేపథ్యంలో ఈ టోర్నీని యూఏఈలో నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. ఆసియా కప్ టోర్నీలో మొత్తం 8 దేశాల జట్లు పాల్గొంటాయి. వాటిలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, యూఏఈ, హాంకాంగ్, ఓమన్ జట్లు ఈ టోర్నీలో తలపడనున్నాయి. ఇందులోని మ్యాచ్‌లన్నీ టీ-20 ఫార్మాట్‌లో జరుగుతాయి. భారత్‌కు చిరకాల ప్రత్యర్థి అయిన పాకిస్థాన్ ఒకే గ్రూపులో ఉండే అవకాశం ఉంది. ఒకవేళ ఒకే గ్రూప్‌లో ఉంటే లీగ్ దశలో ఒక మ్యాచ్.. సూపర్-4లో మరోసారి ఇరుజట్లు తలపడే అవకాశం ఉంది. మరోవైపు ఇరు జట్లు ఫైనల్‌కు అర్హత సాధించవచ్చు.



# 42 ఏళ్ల తర్వాత మాంచెస్టర్‌లో టీమిండియా చెత్త రికార్డ్

క్రికెట్‌లో రికార్డులు సృష్టించడం, తిరగరాయడం సహజం. అయితే కొన్ని రికార్డులు మాత్రం ఏ జట్టు కూడా కోరుకోదు. ప్రస్తుతం మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌లో భారత్ అలాంటి ఓ అనవసరమైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ టెస్టులో భారత ఓపెనర్లు సాయి సుదర్శన్, యశస్వి జైస్వాల్ ఇద్దరూ సున్నా పరుగులకే ఔట్ అయ్యి, 42 సంవత్సరాల క్రితం నమోదైన ఓ చెత్త రికార్డును సమం చేశారు. భారత టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్లిద్దరూ ఒక్క పరుగు కూడా చేయకుండా ఔటవడం ఇది రెండోసారి మాత్రమే. చివరిసారిగా 1983లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో సునీల్ గవాస్కర్, కృత్తి వెంకట్రాఘవన్ సున్నా పరుగులకే వెనుదిరిగారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ టెస్టు మ్యాచ్‌లోనూ ఇలాంటి దుస్థితి భారత్‌కు ఎదురు కాలేదు. కానీ, మాంచెస్టర్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో యువ ఓపెనర్లు సాయి సుదర్శన్ (0), యశస్వి జైస్వాల్ (0) ఇద్దరూ ఇంగ్లాండ్ పేసర్ క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో కేవలం రెండు బంతుల్లోనే వీరిద్దరిని ఔట్ చేయడం ఈ అరుదైన, అనవసరమైన రికార్డు నమోదైంది. ఆశ్చర్యకరంగా, ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో సాయి సుదర్శన్ 61 పరుగులు, యశస్వి జైస్వాల్ 58 పరుగులు చేసి భారత జట్టుకు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. కానీ, రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పూర్తిగా తడబడ్డారు. మొదటి ఓవర్ చివరి బంతికి జైస్వాల్, ఆ తర్వాతి ఓవర్ మొదటి బంతికి సుదర్శన్ ఔటవడంతో భారత శిబిరంలో ఆందోళన నెలకొంది. చారిత్రాత్మక ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో భారత్‌కు టెస్టుల్లో రికార్డు అంత బాగాలేదు. ఇక్కడ ఇప్పటివరకు భారత్ ఒక్క టెస్టు మ్యాచ్ కూడా గెలవలేదు. నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ఐదు మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఈ నేపథ్యం, కీలకమైన సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకబడి ఉండటం, రెండో ఇన్నింగ్స్‌లో సున్నా పరుగులకే రెండు వికెట్లు కోల్పోవడం భారత జట్టుపై మరింత ఒత్తిడిని పెంచింది. ప్రస్తుతం సిరీస్‌లో వెనుకబడిన భారత్, ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను సమం చేయాలనే లక్ష్యంతో ఉంది. అయితే, ఓపెనర్ల ఘోర వైఫల్యం జట్టుకు ఆశించిన ఆరంభాన్ని ఇవ్వలేకపోయింది. మిగిలిన బ్యాట్స్‌మెన్‌లు ఎలా రాణిస్తారో, భారత్ ఈ ఒత్తిడిని తట్టుకుని నిలబడుతుందో లేదో చూడాలి. ఈ అనవసర రికార్డు భారత్ టెస్టు చరిత్రలో ఒక మరపురాని క్షణంగా నిలిచిపోతుంది.

./...........

# షార్ట్ బాల్స్ ఆడలేకపోతే టెన్నిస్, గోల్ఫ్ ఆడండి

## రిషభ్ పంత్ గాయంపై గవాస్కర్ ఫైర్!

కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌పై టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. షార్ట్ పిచ్ బాల్స్ ఆడటం చేతగాని వాళ్ల కోసం ఈ రూల్ తీసుకొచ్చారని మండిపడ్డారు. ఈ రూల్‌కు బదులు ఇంజ్యూరీ రీప్లేస్‌మెంట్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ షాట్ ఆడే ప్రయత్నంలో బంతి అతని కుడి కాలి పాదానికి బలంగా తాకింది. దాంతో కాలి చివరి వేలికి ఫ్రాక్చర్ అయ్యింది. తీవ్ర గాయమైనా రిషభ్ పంత్ జట్టు కోసం బ్యాటింగ్ కొనసాగించి హాఫ్ సెంచరీ సాధించాడు. బై రన్నర్ రూల్‌ను ఐసీసీ ఎత్తేయడంతో కుంటుతూనే బ్యాటింగ్ చేశాడు. పంత్ బాధను చూసిన గవాస్కర్.. ఐసీసీ రూల్స్‌పై అసహనం వ్యక్తం చేశారు. రిషభ్ పంత్ తరహాలో స్పష్టమైన గాయం ఉందని తెలిసినప్పుడు లైక్ ఫర్ లైక్ సబ్‌స్టిట్యూట్‌ను అనుమతించాలని లిటిల్ మాస్టర్ డిమాండ్ చేశారు. వికెట్ కీపర్‌కు వికెట్ కీపర్, ఆల్‌రౌండర్‌కు ఆల్‌రౌండర్, బౌలర్‌కు బౌలర్, బ్యాటర్‌కు బ్యాటర్‌ను అనుమతించేలా రూల్స్ తీసుకురావాలని కోరారు. ఈ క్రమంలోనే కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌ను తప్పుబట్టారు.'షార్ట్ పిచ్ బాల్స్ ఆడలేకపోతే క్రికెట్ ఆడొద్దు. ఏ టెన్నిసో, గోల్ఫో ఆడుకోవాలి. అక్కడ గాయపడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. షార్ట్ బాల్స్ ఆడలేక గాయపడే వారికి కంకషన్ సబ్‌స్టిట్యూట్ కింద మరో ఆటగాడిని రిప్లేస్ చేయడం సరికాదు. రిషభ్ పంత్‌లా స్పష్టమైన శరీర గాయాలైనప్పుడు రీప్లేస్‌మెంట్ ఆటగాడిని అనుమతించాలి.'అని సోనీ స్పోర్ట్స్ షోలో గవాస్కర్ అన్నారు. ఇప్పటికే ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఇంజ్యూరీ రిప్లేస్‌మెంట్‌కు అవకాశం ఇచ్చేలా రూల్స్ మార్చాలని ఐసీసీని కోరాడు. ఆస్ట్రేలియా దివంగత క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం నేపథ్యంలో ఐసీసీ కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్ తీసుకొచ్చింది. తలకు గాయమైనప్పుడు ఫిజియోలు వచ్చి ఆటగాళ్లను చెక్ చేసేలా కండిషన్ పెట్టింది. కంకషన్ సబ్‌గా ఆడిన తొలి ఆటగాడిగా ఆస్ట్రేలియా క్రికెటర్ మార్నస్ లబుషేన్ నిలిచాడు. 2019లో యాషెస్ సిరీస్‌లో జోఫ్రా ఆర్చర్ వేసిన బంతి స్టీవ్ స్మిత్ తలకు తగిలింది. అతని స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా మార్నస్ లబుషేన్‌ను బ్యాటింగ్ చేశాడు. అయితే ఈ రూల్‌ను మిస్ యూస్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. తలకు చిన్న గాయం అయినా కంకషన్ సబ్‌స్టిట్యూట్ తీసుకుంటున్నారు. లైక్ ఫర్ లైక్ రిప్లేస్‌మెంట్ ఆటగాళ్ల విషయంలో జట్లు తెలివిగా వ్యవహరిస్తున్నాయి. దాంతో ఈ రూల్‌పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

........

# టెస్ట్ క్రికెట్ నుంచి బుమ్రా రిటైర్డ్ అవుతారు

## మహ్మద్ కైఫ్ వీడియో సంచలనం!

ఇండియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలింగ్ అంతగా ప్రభావం చూపలేదు. దీంతో మూడో రోజు ఇంగ్లాండ్ బ్యాటర్లు భారీగా పరుగులు సాధించారు. టీమిండియాకు చెందిన ఇద్దరు కీలక బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ వికెట్ల కోసం చాలా కష్టపడ్డారు. ఈ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ అత్యంత ఆశ్చర్యం కలిగించింది. మూడో రోజు జస్ప్రీత్ బుమ్రా తన పాత ఫామ్‌లో అస్సలు కనిపించలేదు. బుమ్రా వేగం కూడా 125 నుంచి 130 కేఎంపీహెచ్ మధ్యనే ఉంది. ఇది సాధారణంగా ఎప్పుడూ కనిపించదు. టీమిండియా బుమ్రా నుంచి ఎక్కువ వికెట్లు ఆశిస్తున్నప్పటికీ.. ఈ స్టార్ బౌలర్ ఈ మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో ఇప్పటివరకు కేవలం ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు. ఇప్పుడు జస్ప్రీత్ బుమ్రా గురించి మాజీ క్రికెట్ మహ్మద్ కైఫ్ వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది. ఆ వీడియోలో కైఫ్ బుమ్రా రిటైర్మెంట్ గురించి మాట్లాడారు. మూడో రోజు జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను చూసి మహ్మద్ కైఫ్ కూడా ఆశ్చర్యపోయాడు. దీని తర్వాత మహ్మద్ కైఫ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను షేర్ చేశాడు. ఈ వీడియోలో కైఫ్ ఇలా అన్నాడు. "జస్ప్రీత్ బుమ్రా భవిష్యత్తులో టెస్టు క్రికెట్ ఆడే అవకాశం లేదని నేను భావిస్తున్నాను. అతను తన శరీరంతో చాలా ఇబ్బందులు పడుతున్నాడు. టెస్టు క్రికెట్ నుండి రిటైర్ అయ్యే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లో అతని వేగం స్పష్టంగా కనిపించలేదు. అతను చాలా నిజాయితీ గల వ్యక్తి. తాను 100 శాతం ఇవ్వలేకపోతున్నానని, వికెట్లు తీయలేకపోతున్నానని అతనికి అనిపిస్తే, అతను స్వయంగా నిరాకరించవచ్చని నేను అనుకుంటున్నాను. వికెట్లు వచ్చినా రాకపోయినా, అతని వేగం 125-130 %ఎఎజూష్ట% మాత్రమే ఉంది.

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana

# సినీ వినోదం



## నా కోరిక కోసం ఆ పనులు అస్సలు చేయను

ఎవరు చెప్పినా, ఎంత ప్రెజర్ ఉన్నా తాను చేయని పనులు కొన్ని ఉన్నాయని నిధి అగర్వాల్ రీసెంట్ గా క్లారిటీ ఇచ్చారు. %దీఎ: ంబజూఖిఎఱ ణవంఎ ఎ 21 జీబశ్రీఎ 2025 7:00 ా్రవీ రాష్ట్రుతీవ%: కొంతమంది హీరోయిన్లు సినిమా కోసం ఏం చేయడానికైనా సై అంటారు. కానీ కొందరు మాత్రం ఎలాంటి పాత్రలు చేయాలి? ఎంతవరకు గ్లామర్ రోల్స్ చేయొచ్చు? ఎక్స్‌పోజింగ్ ఎంత వరకు చేయొచ్చనే విషయంలో చాలా క్లారిటీగా ఉంటారు. ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ కూడా తన పాత్ర విషయంలో, ఎక్స్‌పోజింగ్ విషయంలో కొన్ని రూల్స్ ఉన్నాయంటున్నారు. ఎవరు చెప్పినా, ఎంత ప్రెజర్ ఉన్నా తాను చేయని పనులు కొన్ని ఉన్నాయని నిధి అగర్వాల్ రీసెంట్ గా క్లారిటీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ హీరోగా వస్తోన్న హరి హర వీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించారు. ఏఎం జ్యోతికృష్ణ దర్శకత్వంలో వస్తోన్న వీరమల్లు జులై 24న రిలీజ్ కానుండగా, చిత్ర ప్రమోషన్స్ లో నిధి అగర్వాల్ చాలా యాక్టివ్ గా పాల్గొంటున్నారు. రోజూ ఆ పని చేస్తా ఈ సినిమా కోసం ఐదేళ్ల పాటూ కష్టపడిన నిధి అగర్వాల్ వీరమల్లులో పంచమి పాత్ర కోసం భరత నాట్యం, గుర్రపు స్వారీలో స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకున్నారు. సినిమాలోకి కీలక సన్నివేశం భరతనాట్యం నేపథ్యంలో ఉంటుందని, వీరమల్లులో తన క్యారెక్టర్‌కు ఎవరూ ఊహించని ట్విస్ట్ కూడా ఉందని చెప్పిన నిధి, తనకు మాస్ హీరోయిన్ అవాలని కోరికగా ఉందని తెలిపారు. మాస్ ఇమేజ్ రావాలంటే బికినీ, లిప్ లాక్, ఇంటిమేట్ సీన్స్ చేయాల్సి ఉంటుంది కదా అని యాంకర్ అడగ్గా, దానికి నిధి చాలా సింపుల్ గా, స్ట్రాంగ్ గా సమాధానమిచ్చారు. అలాంటివన్నీ తాను చేయనని, తన లిమిట్స్ తనకు తెలుసుని, తన పేరెంట్స్ తో కలిసి చూడలేని సీన్స్ లో తాను నటించనని, అలాంటి సీన్స్ చేయకపోయినా మాస్ హీరోయిన్ అవొచ్చని, మంచి కథలను ఎంచుకుని కష్టపడి పని చేయడానికి ప్రయత్నిస్తానని నిధి పేర్కొన్నారు.




## రష్మిక మరో బిగ్ స్టెప్..
## ఎప్పుడు రివీల్ చేస్తుందో..

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న కెరీర్ లో ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకుపోతుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. వరుస సినిమాల్లో నటిస్తున్న అమ్మడు.. అదే సమయంలో హిట్స్ కూడా అలాగే అందుకుంటోంది. %దీఎ: ంబజూఖిఎఱ ణవంఎ ఎ 21 జీబశ్రీఎ 2025 11:25 ాూవీ రాష్ట్రుతీవ%: స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న కెరీర్ లో ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకుపోతుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. వరుస సినిమాల్లో నటిస్తున్న అమ్మడు.. అదే సమయంలో హిట్స్ కూడా అలాగే అందుకుంటోంది. బ్లాక్ బస్టర్ సినిమాలతో అందరినీ మెప్పిస్తున్న రష్మిక.. మరిన్ని సినిమాల్లో ఛాన్స్ లు సొంతం చేసుకుని సత్తా చాటుతోంది. మొత్తానికి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా బిజీగా ఉన్న ఆమె.. షూటింగ్స్ తో తీరిక లేకుండా గడుపుతుందనే చెప్పాలి. ఇప్పుడు సౌత్ టు నార్త్.. అనేక ఆఫర్స్ ఆమె చేతిలోనే ఉన్నాయి. అలా తక్కువ టైమ్ లో ఎక్కువ డబ్బులు సంపాదిస్తున్నట్లే ఉంది. అదే సమయంలో ఇప్పుడు రష్మిక మందన్న వ్యాపార రంగంలోకి అడుగుపెట్టింది. %ూశ్రీంశీ =ఝు్స% – భార్యకు నచ్చదని, ఆమె పడుకున్నాక రోజూ ఆ పని చేస్తా ఆ విషయాన్ని ఆమెనే చెబుతూ పోస్ట్ చేసిన వీడియోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తొలుత ఓ వీడియో షేర్ చేస్తూ.. “నేను చివరకు దీన్ని రికార్డ్ చేస్తున్నానని నేను నమ్మలేకపోతున్నాను. మీకు ఇప్పటికే తెలిసినట్లుగా, నేను నా హృదయానికి చాలా దగ్గరగా ఉన్న దానిపై పని చేస్తున్నాను” అంటూ చెప్పుకొచ్చింది. “మీరు దానిని అనుభవిస్తారని నేను ఆశిస్తున్నాను, మీరు దానిని ఇష్టపడతారని నేను ఆశిస్తున్నాను. దానిని మీతో పంచుకోవడానికి వేచి ఉండలేను. చాలా చాలా చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఆందోళనగా ఉన్నాను. కృతజ్ఞతతో ఉన్నాను” అని చెప్పిన రష్మిక.. ఆ తర్వాత తన తల్లితో జరిగిన సంభాషణ వీడియోను పోస్ట్ చేసింది. అందులో రష్మిక “నేను ఇప్పుడు చాలా ముఖ్యమైన షూట్ కు వెళ్తున్నాను. మీరు చెప్పిన వ్యాపారాన్ని నేను ప్రారంభిస్తాను” అని తల్లితో చెప్పగా.. ఆమె బెస్ట్ విషెస్ చెబుతారు. అయితే రష్మిక ఏ బిజినెస్ స్టార్ట్ చేయనుందో వెల్లడించలేదు. ప్రస్తుతం ఆమెకు సోషల్ మీడియాలో బెస్ట్ విషెస్ వెల్లువెత్తుతున్నాయి. బిజినెస్ లో కూడా సక్సెస్ అవ్వాలని అంతా కోరుకుంటున్నారు. కాగా, ఇప్పటికే అనేక మంది స్టార్ హీరోయిన్స్.. సొంత ఫ్యాషన్ బ్రాండ్ ను స్టార్ట్ చేసిన విషయం తెలిసిందే. తమ బిజినెస్ తో రాణిస్తున్నారు. ఇప్పుడు రష్మిక కూడా వారి బాటలోనే వెళ్తున్నారని తెలుస్తోంది. ఆ విషయాన్నే అనౌన్స్ చేయనున్నారని సమాచారం. మరి చూడాలి రష్మిక ఏ బిజినెస్ స్టార్ట్ చేస్తారో..





Printed. Published and 0wndn by: JERIPOTHULA SAMPATH,PRINTED AT SRI BALAJI, H.NO: 4-485, TILAK ROAD, DIST: KARIMNAGAR-505 001( TELANGANA) PUBLISHED AT H.NO: 3-6-307, SUBHASH NAGAR, KARIMNAGAR, MDL, DIST: KARIMANAGR-505 001(T.S), EDITOR: JARIPOTHULA SAMPATH ,RNI,NO.APTEL/2012/53127 CELL:9912758107 Email:telanganavani1@gmail.com